# ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనుల ఆరాధ్య దైవం



16లో.. మంత్రి సత్యవతి రాథోడ్





వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 3, జులై, 2023 16 పేజీలు


# పోడుపట్టాల గోడు తీరేనా?



పోడుపట్టాల అర్హుల గుర్తింపులో అధికారుల ఇష్టారాజ్యం

సర్కారు ఎన్నికల అస్త్రంగా మలచుకునేందుకేనా ..?

పోడు పట్టాలు రాని వారికి మలి విడత అభయం ఏమిటి ..?

2 లో..

ప్రభాతవార్త/ములుగు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 30 తేదీ నుండి పోడు పట్టాల పంపిణీ అట్టహాసంగా జరుపుతున్నారు. పోడు పట్టాలు పొందిన రైతులకు జూన్ నెలలోనే రైతు బంధు డబ్బులు కూడా వారి ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనుందనే సమాచారంతో పోడు పట్టాలు పొందిన సాగుదారుల కుటుంబాలు సంతోషంగా ఉంటే, పోడు పట్టాలు రాని సాగుదారులు మలి విడత అనే మాటతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. పోడు పట్టాలు పంపిణీలో ఒక్కొక్కరికి ఒక్కొక్క విధమైన న్యాయం ఏంటి అని ప్రశ్నిస్తున్నారు.

## జన సమీకరణతో ఓరుగల్లును పోరుగల్లుగా మారుద్దాం



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌కుమార్ 16లో..






## మార్కెట్‌లో మిర్చి విత్తనాల కొరత

మేలు రకాలు అందుబాటులో లేక ఇబ్బందులు

మంచి వంగడాలకు బలే గిరాకీ

ఇదే అదునుగా దోపిడి

అధిక ధరలకు విక్రయాలు



16లో..











## ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



16లో..

ప్రభాతవార్త,హన్మకొండ ఈ నెల 8వ తేదిన వరంగల్ పర్యటనకు రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమ నిర్మాణానికి









# పోడుపట్టాల గోడు తీరేనా?

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోడు భూముల శాశ్వత పట్టాల పంపిణీ అంశం ఒక్క కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఎన్నో ఏండ్ల తరబడి పోడు సాగు చేసుకుంటున్న పోడు రైతుల చెమట కష్టాలు కన్నీళ్ళుగానే మిగిలిపోతున్నాయి. దేవుడు వరం ఇచ్చినా పూజారి అడ్డు వచ్చినట్లు పోడు పట్టాల వ్యవహారంలో అధికార తీరు కనపబడుతుంది. పోడు పట్టాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చినా కేంద్ర, రాష్ట్ర అటవీ శాఖ అధికారులు అడ్డు పడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తుంది. తొమ్మిదేండ్ల పాలనలో పలు దఫాలు పోడు పట్టాలు పంపిణీ అంటూ వాయిదాల పర్వం కొనసాగించింది. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో పోడు పట్టాలు మేమే ఇస్తాం అంటూ రాజకీయ సభల్లో ప్రగల్బాలు పలికిన చిత్రాలున్నాయి. ములుగు జిల్లాల్లో పోడు భూముల సర్వేల పేరుతో రాజకీయ ప్రచారం చేశారనే జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో ఎక్కువగా ఫారెస్టు దాడులు జరిగిన ప్రత్యక్ష సంఘటనలు ఉన్నాయి. జలగలంఛ పోడు పోరు నేటికి ప్రజల్లో మెదలువుతూనే ఉంది. జిల్లాలో పోడు రైతులు నుండి ఫారెస్టు ఉద్యమాలు, జైలు రాత్రులు గడిపిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు సర్వే చేపట్టింది ములుగు జిల్లా వ్యాప్తంగా పోడు రైతుల నుండి మొత్తంగా సుమారు 34,080 ధరఖాస్తులు అందినవని సమాచారం. కానీ క్షేత్రస్థాయిలో సుమారు 2799 మందికి చెందిన ధరఖాస్తులు పోడు గ్రామ సభల ఛాయాచిత్రాల ఆధారంగా ఆమోదించినట్లు జిల్లా అధికారులు లెక్కలు తేల్చారు. పోడు గ్రామ సభల్లో సుమారు 31,281 ధరఖాస్తులు తిరస్కరించినట్లు అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ములుగు జిల్లాలో సంపూర్ణ సర్వే చేపట్టలేదనే జిల్లా కార్యాలయం ముందు గిరిజన సంఘాలు ఆందోళన చేసిన సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. పోడు భూముల సర్వే కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యం వలన సమగ్ర సర్వే చేయలేదని గ్రామాల్లో ప్రజల విమర్శలు మిన్నంటుతున్నాయి. 2005వ సంవత్సరం కంటే ముందునుండి సాగులో ఉన్న సర్వే విభాగంలో ఉన్న అధికారులు సర్వే చేయకుండా తప్పుడు లెక్కలు ఇచ్చారని పోడు రైతులు ఆవేదన చెందుతున్నారు. ములుగు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మళ్ళీ పునఃపరిశీలన చేసి సుమారు 7189 పోడు రైతులకు చివరి మొత్తంగా ఉన్నత అధికారులకు పంపినట్లు కార్యాలయంలో ఓ ఉద్యోగి ఇచ్చిన సమాచారం ఇందులో ఏ జాబితాను ఎంచుకొని అధికారులు లబ్ధిదారులకి హక్కు పత్రాలు ఇస్తారో అంటూ ప్రజల్లో ఒక సందేహం నెలకొంది. సాగులో ఉన్న పోడు భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**అటవీ హక్కుల చట్టం 2006 అమలులో ప్రభుత్వం వైఫల్యం..?**

పోడు భూముల సర్వేలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించారు. అటవీ హక్కుల చట్టం 2006 అమలుకు పాతరేసారు. యాప్‌ల పేరుతో సర్వే చేపట్టి సర్వే చేసిన పోడు రైతులకు రసీదులు ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా వ్యవహరించినట్లు పోడు రైతుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల తరుణం ముంచుకొస్తున్న వేళ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి అధికారమే లక్ష్యంగా పోడు భూమి సాగుదారులకి పట్టాల పంపిణీ అంశం తెలంగాణ రాష్ట్ర సర్కార్‌కు అనుకూలంగా నిలిచేనా, లేక విడతలవారీగా పోడు భూములకు పట్టాలు అందని పోడు హక్కుదారులు మిడతల దండులా వారి ఆగ్రహ ఆవేశాలకు లోనై సర్కారుకు ప్రతికూలంగా మారేనా అనేది ప్రస్తుత పరిస్థితులలో ప్రశ్నార్థకంగా మిగిలి ఉంది.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను అప్పగించిన ఇన్‌స్పెక్టర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలో పలు సందర్భాల్లో గత నెలలో ఎండి రబ్బాని మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. ఈ మొబైల్ ఫోన్స్‌ను సీఐఆర్ పోర్టల్ ద్వారా మట్టెవాడ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు శోధించి ఆదివారం రాత్రి పోగొట్టుకున్న వారికి అప్పగించడం జరిగింది. అంతేకాకుండా గతంలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాదితుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన ఇన్స్పెక్టర్ తన సిబ్బంది సహాయంతో దాదాపు 15 మొబైల్స్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేసి అట్టి మొబైల్స్‌ను కూడా బాధితులకు ఇవ్వడం జరిగిందని ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎలాంటి మొబైల్స్ దొంగిలించడం అలాగే మిస్సింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఎవరైనా మొబైల్స్ ఫోన్స్ పోగొట్టుకున్న, చోరీ అయినా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో మిర్చి విత్తనాల కొరత

వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:

మిర్చి సాగు చేసే రైతన్నలకు మార్కెట్‌లో మిర్చి విత్తనాలకొరత వేదిస్తుంది ఒక ప్రక్క తొలకరి పలకరించడంతో రైతన్నలు సాగుకి సన్నద్ధం అవుతున్న తరుణంలో మార్కెట్‌లో ఎక్కువ దిగుబడులు ఇచ్చె రకాలుగా పేరొందిన రకాలు ఇంకా రైతులకు అందుబాటులో లేక పోవడం ఇప్పుడు లభించే వంగడ రకాలపై రైతులు ఆశక్తి చూపకపోవడంతో పాటు గత ఏడాది మార్కెట్‌లో ఎండు మిర్చి ధరల విషయంలో ఆల్‌టైం రికార్డు ధరలు నమోదు అవడంతో గత ఏడాదితో పోలిస్తే సాగుదారుల సంఖ్య సైతం పెరగడం విత్తనోత్పత్తి సంస్థలు సైతం ఈఏడాది అధికంగా కురిసిన వర్షాలు కారణంగా డిమాండ్‌కి తగినంత విత్తనోత్పత్తి జరగపోవడం వలనే ప్రస్తుతం మిర్చివిత్తనాల కొరతకు కారణంగా చెబుతున్నాయి.గత ఏడాది అనేక రకాల వైరెస్‌ల బారినుండి రైతులు రక్షించుకోని కొంత గతంలో కంటే దిగుబడి తగ్గిన మార్కెట్‌లో మంచి ధర లభించడంతో రైతన్నలు బయటపడ్డారు అదే దృష్టిలో ఉంచుకోని మంచి వంగడాలు అయితేనే ఇటువంటి వైరెస్‌లను తట్టుకోని నిలబడగలవు అనే అభిప్రాయం రైతుల్లో ఉంది దినినే అదునుగా తీసుకున్న కొందరు విత్తన వ్యాపారులు ధరలు సైతం అధికంగా పెంచి విక్రయాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు.ఇంతక ముందు ఎన్నడు మార్కెట్‌లో సరైన ధరలేని రకాలు సైతం అధికధరలకు అమ్మకాలు జరపడం విశేషం.

**మేలు రకాలు అందుబాటు లేవు:**

గతంలో మంచి దిగుబడులు సాధించిన రకాలు అయిన 341,దేవనూర్ డీలక్స్,డవ్,941,వంటివి ఇక్కడ రైతాంగం సాగు ఎక్కువ మోత్తంలో సాగు చేయడంతోపాటు 341 సెగ్‌మెంట్‌కి చెందిన పలురకాల విత్తనకంపెనీలకు చెందిన వంగడాలను సైతం పండించారు.ఈఏడాది అటువంటి సెగ్‌మెంట్‌లకు చెందిన విత్తనాలు సైతం రైతులకి అందుబాటు లేకపోవడం ఉన్నా వాటిని బ్లాక్ మార్కెట్ చేయడంతో రైతులకు మిర్చి విత్తనాల విషయంలో ఏన్నడు ఎదుర్కోని ఇబ్బందులను ఈఏడాది రైతులు ఏదురుకోవాల్సి వస్తుంది.విత్తనాల కోరత ఏర్పడంతో రైతులు ముందు వెనక చూసుకోకుండా అప్పో సోప్పో చేసి మార్కెట్‌లో దోరికిన విత్తనాలను కోనుగోలు చేస్తున్నారు.మేలు రకాలకోసం ప్రయాత్నాలు చేసి దోరకని రైతులు రెండో రకం విత్తనాలను కోనుగోలు చేస్తున్నారు.

**ఇదే అదునుగా దోపిడి:**

మార్కెట్‌లో మిర్చి విత్తనాల కోరతను సోమ్ము చేసుకునేందుకు వ్యాపారులు అధిక ధరలకు విక్రయాలు చేస్తు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు ఎమ్మర్పీ ధరలకంటే డబుల్ చేసి అమ్మకాలు చేస్తు పలుబడి ఉన్న రైతులకె విత్తనాలు ఇస్తూ చిన్న,సన్నకారు రైతులకు మోండి చెయి చూపుతున్నరు.భద్రాద్రి కోత్తగూడెం జిల్లాలో చర్ల,దుమ్ముగూడెం మండలాల్లో చిన్న,పెద్ద రైతులు తేడ లేకుండా అందరికి అదే విధంగా చర్యలు తీసుకోని రైతులకు విత్తనాలను అందుబాటులోకి తెచ్చారు వెంకటాపురం,వాజేడు మండలాల్లో పరిస్థితి దానికి భిన్నంగా ఉంది.యూఎస్ 341 విత్తనాలు కోరతగా ఉన్న దానికి సంబందిత సెగ్‌మెంట్‌లు చాల రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి కాని ఇదే అదునుగా చూసిన వ్యాపారులు వాటిని బ్లాక్‌మార్కెట్ తరలించి కృత్రిమ కోరతను సృష్టించి అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు.

**పట్టింపు లేని వ్యవసాయశాఖ:**

రైతులు మిర్చి విత్తనాలకోసం పడిగాపులు కాస్తున్న మండలంలో అందుబాటులో ఉన్న విత్తనాల విషయంలో సరైన స్పష్టత లేకపోవడంతో వ్యాపారులు బ్లాక్ మార్కెట్ దందాకు తెరలేపారు అని దీనిపై సంబందిత శాఖ సరైన పట్టింపుతో వ్యవరించకపోవడంతోనే ఇటువంటి సమస్య ఎదురు అవుతుందని ఇప్పటికైన స్పందించి పలుబడి ఉన్నా వ్యక్తులకు,ప్రజాప్రతినిధులకు,రాజకీయ నేతలకే కాకుండా చిన్న,సన్నకారు రైతులకు కూడా విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సామాన్య రైతాంగం కోరుకుంటుంది.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, జులై 2, ప్రభాతవార్త

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి, అన్నారు. ఆదివారం హన్మకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.11 లక్షల 16వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు అనారోగ్యాల భారిన పడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది సంబంధించిన రసీదులతో దరఖాస్తు చేసుకుంటే సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందేలా ప్రభుత్వం ఆసుపత్రుల బలోపేతానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రతిపక్ష పార్టీల మాటలకే పరిమితం అవుతాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు తమ పార్ట వారికే సీఎం సహాయనిధి చెక్కులు ఇచ్చారని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి తారతమ్యాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసి ఆదుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

ములుగు రూరల్ ప్రభాతవార్త:

నిరుపేద మృతుడి కుటుంబానికి సాయం అందించిన సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. ములుగు మండలం సర్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధి జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన ఈక లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా ఆదివారం వెళ్లి బాధిత కటుంబ సభ్యులను పరామర్శించి , ఫోటోకి పూలతో నివాళులర్పించారు. అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, రూ.2వేలు అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జన గర్జన సభకు ర్యాలీగా బయలుదేరిన మండల కాంగ్రెస్ శ్రేణులు

తాడ్వాయి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఖమ్మం జనగర్జన సభకు బయలుదేరుతున్న నేపథ్యంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ జెండా ఊపి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు అరెం లచ్చు పటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్లు యనాల సిద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట గ్రామగౌడ సంఘం అధ్యక్షులుగా బుర్ర సదానందం గౌడ్

వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం మండలంలోని నల్లగుంట గ్రామ గౌడ సంఘం అధ్యక్షులుగా బుర్ర సదానందం గౌడ్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ .. కులస్తులందరూ గౌడ్ బంధును ఆప్లై చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేర్గు మల్లయ్యగౌడ్, చర్లపల్లి సతీష్‌గౌడ్, బుర్ర అశోక్‌గౌడ్, గువ్వ సూరయ్యగౌడ్, గువ్వ సాంబయ్యగౌడ్, మెర్గు కృష్ణమూర్తిగౌడ్, తడక రవిగౌడ్, గట్టు కుమారస్వామిగౌడ్, నారగాని కిరణ్ గౌడ్, పబ్బ శంకరయ్యగౌడ్, తడక మొగిలిగౌడ్, చెప్పాల పెద్ద రాజయ్యగౌడ్, చెప్పాల చిన్న రాజయ్యగౌడ్, చెప్పాల రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శృతికి అండగా అమ్మచారిటబుల్ ట్రస్టు

పాలకుర్తి, జూలై 2 ప్రభాతవార్త : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ చెరిపెల్లి శ్రుతి నీట్ రాసి 454మార్కులు సాధించి జాతీయస్థాయిలో ఎస్సీ కేటగిరిలో 9,292 ర్యాంక్‌తో సత్తా చాటింది. కానీ చదివులో కొనసాగించాలంటే తగిన ఆర్థికస్థోమత లేనందున దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఆ అమ్మాయికి అమ్మ చారిటబుల్‌ట్రస్టు అండగా నిలిచింది. ఆ అమ్మాయికి ట్రస్టు చైరనమన్ యతిపతి శ్రీకాంత్, జనరల్‌సెక్రటరీ జీడి హరీష్, రాపాక స్వాతి నాగరాజు సహకారంతో రూ.5వేలు అందించి ట్రస్టు తరుపున పూర్తిసహకారం అందిస్తామని చెప్పారు. కాగా, ఈ చదువుల తల్లికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని తెలిపారు.



## నేరాలు-దారుణాలు



### వివాహిత మహిళా అదృశ్యం

చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త



వివాహిత మహిళా అదృశ్యమైన సంఘటన మండలంలోని వదహారు చింతల్‌తండా గ్రామంలో నెలకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన మాలోతు లీల అనే మహిళా గత నెల 29న మేస్త్రీ పనికోసం వరంగల్‌కు వెళ్లిందన్నారు. వెళ్లిన మహిళా తిరిగి ఇంటికి రాలేదన్నారు. తెలిసిన చోట, బంధువుల దగ్గర వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. కాగా మహిళ భర్త కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం సాయంత్రం నెలకొంది. కందిగడ్డతండాకు చెందిన గుగులోతు ప్రభాకర్, జీడిగడ్డతండాకు చెందిన తన బావ అయిన భూక్య ప్రసాద్‌తో కలిసి ద్విచక్ర వాహనం మీదుగా నెక్కొండకు వెళుతున్నారన్నారు. ఈ క్రమంలో నెక్కొండ నుండి నర్సంపేట వైపు వెళుతున్న కారు అతివేగంగా ఢీకొట్టిందన్నారు. ఈ ప్రమాదంలో ప్రసాద్‌తో పాటు మరో వ్యక్తికి బలమైన గాయాలు తగిలాయన్నారు. బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

### నర్సంపేట ఎక్సైజ్ సిఐగా నరేష్‌రెడ్డి

నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త



నర్సంపేట ఎక్సైజ్ సిఐగా ఆర్.నరేష్‌రెడ్డి శని వారం సాయంత్రం విధుల్లో చేరారు. ఇంత కాలం ఇక్కడ పనిచేసిన రాజనమ్మయ్య టాస్క్ ఫోర్స్ విభాగంలో భూపాలపల్లి జిల్లాకు బదిలీ కాగా కరీంనగర్ జిల్లా ధర్మపురి ఎక్సైజ్‌సిఐగా పనిచేసిన నరేష్‌రెడ్డి నర్సంపేటకు బదిలీపై వచ్చారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త : జనగామ పట్టణంలో అభివృద్ధి పనులు చేయడంలో భాగంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని జనగామ పట్టణ విద్యుత్‌శాఖ ఏఈ పి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొత్త కరెంటు లైన్ ఏర్పాటు చేయడంలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, సోమవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పట్టణంలోని సూర్యాపేట రోడ్ ఎడమవైపు మొత్తం, ప్రెస్టన ఏరియా, దుర్గమ్మ గుడి ఏరియా, శ్రీనివాస్‌నగర్ కాలనీ, సంబంధిత తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతుందని, అలాగే కేబుల్ టీవీ, ఇంటర్నెట్ వారు ఇతర కేబుల్స్ వారు స్వచ్ఛందంగా కరెంటు పోల్స్‌కు కట్టిన కేబుల్ వైర్లను తొలగించుకోవాలని, విద్యుత్ మెరుగైన సేవలకోసం విద్యుత్ శాఖ సిబ్బందితో వినియోగదారులు సహకరించాలని ఆయన ఈసందర్భంగా కోరారు.

### నేడే క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పరీక్షలు

కన్నాయిగూడెం ప్రభాతవార్త: రాష్ట్రంలోని మూడు క్రీడా పాఠశాలల్లో నాలుగు, ఐదు తరగతులలో ప్రవేశాల కోసం విద్యార్థులకు సోమవారం మండలంలోని ముప్పనపల్లి ఉన్నత పాఠశాలలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి లాకావత్ రాజేష్‌కుమార్ తెలియజేశారు. మూడు స్థాయిలో ఎంపిక ఉంటుందని, ముందుగా మండల స్థాయిలో ఎంపికైన వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది. అక్కడ ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని, అక్కడ ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని, పోటీలకు హాజరై విద్యార్థులు తమ వెంట స్టడీ, పుట్టిన తేదీ సర్టిఫికెట్లు, 10 పాస్ ఫోటోలు, మూడు, నాలుగు తరగతులకు చెంది ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణపత్రం తెచ్చుకోవాలని తెలియజేశారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కన్నాయిగూడెం ప్రభాతవార్త: మండలంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో గత వారం రోజుల క్రితం మావురి మల్లయ్య(45) అనారోగ్య కారణాలతో తుది శ్వాస విడవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ కావేరి పద్మ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, బియ్యం, మంచి నూనె, వంట సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దల పోశయ్య, మండల సీనియర్ నాయకుడు జనగం సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బిఆర్ఎస్ మావూరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### వానదేవతకు వందనాలు చేసిన చిన్నారులు

చిల్పూర్, జూలై 2 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆదివారం చిన్నారులు వానదేవతలకు శతకోటి వందనాలు చేశారు. చిన్నారులు పాతరోజుల ప్రకారం రెండు కప్పలను ఒక రోకలికి కట్టి వాటిని అలంకరణచేసి ఇంటిం టికి తిరుగుతూ కప్పతల్లికి నీళ్లుపోస్తూ కప్పతల్లి ఆడారు. అనంతరం ఊరుబయట వనభోజనాలకు వెళ్లి రావడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కండ్లకోలు వర్షిత, నిఖిత, గోనెల కల్పన, శివ, స్వర్ణలత, నవనీత్, ఆకారపు రాహుల్, పురుమాని మిల్కీ, కనకవ్వ, సరిత, గాలవ్వ, రాజవ్వ, కండ్లకోలు నీరజ పాల్గొన్నారు.



### విద్యుత్ భద్రత సూచనలు పాటించాలి

**-టీఎస్ ఎన్పిడిసిఎల్ సిఎండి అన్నమనేని గోపాల్‌రావు**

గోవిందరావుపేట ప్రభాతవార్త: వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు భద్రత సూచనలు పాటించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు ప్రమాదాలు జగరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదించాలన్నారు. వర్షాకాలంలో ఈదురుగాలులు, ప్రకృతి వైపరీత్యాల వలన తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగిపడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రమాదాల నుంచి విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. తమ పంట



పొలాలలను వన్యప్రాణుల అటవీ జంతువుల భారి నుండి రక్షించుకోవడానికి విద్యుత్ కంచెలు వేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టరీత్యా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. విద్యుత్ సంబంధించిన సమస్యలకు, ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250028 లేదా 1912 కు అందించాలని తెలిపారు.

### తెలంగాణా జనగర్జనకు ఛలో ఖమ్మం

**మంగపేట నుండి పెద్ద ఎత్తున తరలిన కాంగ్రెస్ నాయకులు**

**అడుగడుగూనా అడ్డంకులే : జయరాంరెడ్డి**

మంగపేట జూలై02, ప్రభాతవార్త

ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జనకు సభకు మంగపేట మండలం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. వెళ్ళే క్రమంలో పోలీసులు కార్యకర్తలను నాయకులను వెళ్ళనీయకుండా చెక్ పోస్టులు పెట్టారు. వాహనాల తనిఖీ పేరుతో ఇబ్బందులకు గురి చేశారని దీనితో నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని జయరాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఖమ్మంలో జరిగే బట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు కార క్రమం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆయన అనుచరులతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా మండలం నుండి సుమారు 20వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తరలి వెళ్ళినట్లు ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జనగర్జన సభ నుండే బిఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమవుతుందని అందుకే బయుతో ఎవరి వెళ్ళనీయకుండా ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క సైతం అధికారులతో మాట్లాడటం జరిగిందని ఆయన తెలిపారు. భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా సభను విజయవంతం చేయడానికి మంగపేట నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్ళినట్లు మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి తెలిపారు. మండలంలోని జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, మండల యూత్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ మండల యూత్ నాయకులు తరలి వెళ్ళారు.

# దుద్దిళ్ల కుటుంబంపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు



-పేదలకు తమ భూములను విరాళంగా ఇచ్చిన ఘనత దుద్దిళ్ల కుటుంబంది

-కాంగ్రెస్‌లో ఉండి బిఆర్ఎస్‌లో ఉన్నవారే అవినీతి పరులు

-స్వంత మండలానికి న్యాయం చేయలేని జడ్పీ చైర్‌ఫర్సన్

-అవినీతి లేకుంటే మంథనిలో రాజగృహ, వెంకటాపూర్ ఫాంహౌస్‌లు ఎక్కడివి..?

-విలువలతో కూడిన రాజకీయం దుద్దిళ్ల వారి సొంతం

-విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ధ్వజం

**కాటారం, జూలై 2, ప్రభాతవార్త**

దుద్దిళ్ల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, విలువలతో కూడిన రాజకీయం దుద్దిళ్ల వారికే స్వంతం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు నిరసించి ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసభాధిపతి దుద్దిళ్ల శ్రీపాదరావు, తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని ప్రాంతానికి, మంథని ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధే ధ్యేయంగా కృషి చేసిన ఘనత శ్రీపాదరావు, శ్రీధర్‌బాబులకు దక్కుతుందని అన్నానరు. శ్రీధర్‌బాబు విప్‌గా ఉన్న సమయంలో తన పక్కన ఉండి అవినీతి చేసిన నాయకులు ఇందిరమ్మ ఇడ్లు అవినీతికి పాల్పడిన నాయకులు వెన్నుపోటు పొడిచి రాష్ట్రం ఏర్పడ్డాక పార్టీ మారి ఇందిరమ్మ ఇడ్ల అవినీతి జరిగిందని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ధన్వాడ గ్రామంలో శ్రీధర్‌బాబు కుటుంబం పేద ప్రజలకు తమ భూములను విరాళంగా ఇచ్చిన ఘనత దుద్దిళ్ల కుటుంబానిదన్నారు. అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న మంథని నియోజకవర్గంలో, కాటారం మండలంలో ఏఒక్క కుటుంబానికి ఒక్క ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వేల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లను మంథని నియోజకవర్గానికి తీసుకు వచ్చిన ఘనత శ్రీధర్‌బాబుదని, తనవెంట ఉండి ఇందిరమ్మ ఇండ్లలో అవినీతికి పాల్పడిన నాయకులు ప్రస్తుతం బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న నాయకులేనని అన్నారు. కాటారం జడ్పీటీసీగా గెలిచి జడ్పీ చైర్‌ఫర్సన్‌గా ఉండి ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ప్రశ్నించారు. ఒక జడ్పీ చైర్‌ఫర్సన్‌గా ఉండి పక్క జిల్లా జడ్పీ చైర్‌ఫర్సన్‌కి వత్తాసు పలుకుతూ తనవెంట తిరుగుతూ కాటారం మండల ప్రజలకు ఏన్యాయం చేయలేదని విమర్శించారు. ఏఅవినీతి చేయకుండానే మంథనిలో రాజగృహ కుటుంబంలో ప్రతి ఒక్కరికీ లగ్జరీ కార్లు, వెంటాపూర్‌లో 70ఎకరాల ఫాం హౌజ్, కొత్తగా కొన్ని చేపల చెరువు ఎక్కడి నుండి వచ్చాయో బదులివ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంఓల రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. 2024ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. మరోమారు శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుపై అనుచిత వ్యాఖ్యలు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, మంథని నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ కారంగుల తిరుపతి గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, ధన్వాడ, శంకరాంపల్లి సర్పంచ్‌లు జంగిలి నరేష్, అంగజాల అశోక్ కుమార్, కుమ్మరి అశోక్, కుంభం రమేష్ రెడ్డి, బోడ శ్రీధర్, చిటూరి మహేష్, బోగే రాజేందర్, చీకట్ల బాలరాజు, మేడిపల్లి కిరణ్, తుల్సెగారి రమేష్, బొడిగె రాజీరు, మార్క రవి, దాతు రవి, బద్ది రాజేందర్, రామకృష్ణ, జంగిల్ సురేష్, పుట్ట శ్రీకాంత్, పసుల రమేష్, ముక్కెన రేవన్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి చేయూత

**కాటారం, జూలై 2, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి మజీదు వాడకు చెందిన మంత్రి లచ్చయ్య మరణించగా కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆదేశాల ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం 25కేజీల బియ్యం బస్తాను అందజేశారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా..

-బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

**మల్హర్‌రావు, జూలై 2, ప్రభాతవార్త**



మండలంలోని మల్లారం, కొయ్యూర్ గ్రామాల్లో ఆదివారం బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పర్యటించారు. సునీల్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు రావుల చంద్రయ్య తండ్రి రావుల రాజరాం సంవత్సరిక కార్యక్రమానికి హజరయ్యారు. అనంతరం కొయ్యూర్ గ్రామంలో ఇటీవల మరణించిన పెరుమాండ్ల సదువలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి అధైర్య పడవద్దని అండగా ఉంటామని అన్నారు. ఈపరామర్శలో వారివెంట మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మంథని బిజేపి పార్టీ అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, ముత్తారం మండల ఇంచార్జ్ పాతరవేని క్రాంతి, మహాముత్తారం మండల ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్, మంథని పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, నాయకులు లింగన్నపేట అశోక్, గంగాధరి సమ్మయ్య, రేపాక శంకర్, కేశం రమేష్, బుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ సర్పంచ్ నాయినికి ఘన సన్మానం

**కాటారం, జూలై 2, ప్రభాతవార్త**



కాటారం గ్రామ పంచాయతీ ఇంచార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాయిని శ్రీనివాస్‌ను ఆదివారం రామగిరి మండల బిఆర్ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ కాటారం గ్రామ పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలనందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్, బుర్ర శంకర్, మేగడోని రాజన్న, అల్లం రమేష్, బుద్దె ఉదయ్, టి.కృష్ణ, ఎరుకల సరీన్, బంక్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాల్లో అల్పకాలిక విస్తారక్ సెండిల్ ప్రచారం

**కాటారం, జూలై 2, ప్రభాతవార్త**

కాటారం మండంలోలని చింతకాని 136, 137, ఇబ్రహీంపల్లి 138, రేగులగూడెం 154, దేవరాంపల్లి 153, గంగారం 159, 158 గ్రామల బూతులలో సందర్శించిన అల్పకాలిక విస్తారక్ సెండిల్ చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు శ్రీవాణీ, లక్ష్మీ, మండల నాయకులు పూసాల రాజేంద్రప్రసాద్‌లు ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నాగుల తిరుపతి రెడ్డి, అల్లం లక్ష్మీనారాయణ, సంపత్, కంకణాల మల్లారెడ్డి, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మల్క మధుసూదన్ రావు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల మండల కమిటీ ఎన్నిక

-అధ్యక్షునిగా పప్పుల లక్ష్మీనారాయణ

**కాటారం, జూలై 2, ప్రభాతవార్త**

కాటారం మండల పంచాయతీ కార్మికుల మండల కమిటీని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్, మండల ముఖ్య సలహాదారులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, ఇనుగాల కొండయ్యల ఆధ్వర్యంలో ఆదివారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షునిగా పప్పుల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బుర్ర కుంట రవి, ఉపాధ్యక్షునిగా బోడ రాజయ్య, కోశాధికారిగా ఆత్కూరి రవి, సహాయ కార్యదర్శిగా కాల్వ రమేష్, కార్యవర్గ సభ్యులుగా దుంపల రాజేశ్వరి, కొండ బ్రహ్మం, దుర్గం రమేష్, కడారి గౌరమ్మ, పోలం కమల, మారపాక ఎల్లారి, ఎండి మోసీన్ బేగ్, జంగ స్వామి, తోడే శ్రీనులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

**-6నుండి పంచాయతీ కార్మికుల సమ్మె**

**-సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేష్**

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈనెల 6నుండి సమ్మె కొనసాగబోతుందని, పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఉధృతంగా చేపడుతామని ప్రభుత్వాన్ని రమేష్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కార్మికులు ఖమ్మంపలి రాజయ్య, సమ్మయ్య, నిడికొండ రాజుతో పాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## తాత్కలికంగా రోడ్డుపై గుంతలు పూడ్చివేత

-'వార్త' ఎఫెక్ట్..

-'వార్త'కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజానీకం



**మల్హర్‌రావు, జూలై 2, ప్రభాతవార్త**

గుంతలమయంగా తాడిచర్ల -కొయ్యూరు ప్రధాన రహదారిపై గుంతలమయంగా మారిందని గత నెల 29న ప్రచురితమైన 'వార్త' కథనానికి అధికారులు స్పందించారు. రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా మారిందని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా తాత్కలిక మరమ్మతులకు చర్యలు చేపట్టి గుంతలను పూడ్చాలని ఆదేశాలతో ఎర్ర మొరంతో గుంతలను పూడ్చి ప్రమాదాల నివారణకు కాసింత చర్యలు చేపట్టారు. కాగా రహదారిపై గుంతలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారంకు 'వార్త' కథనంను అందించి 'వార్త' జాతీయ దిన పత్రికకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆటో కార్మికులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

## - ప్రభుత్వ చీఫ్‌విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

ఆటో కార్మికులు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ క్రాస్‌రోడ్డులోని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆటో అడ్డ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్‌విప్ హాజరై మాట్లాడుతూ ఆటో అడ్డాను ప్రారంభించుకున్నందున ఆటో కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ఆటో అడ్డానే కాదు నగరంలో ఉన్న ఆటో కార్మికుల అందరికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్



అంబేద్కర్ క్రాస్ రోడ్డు అడ్డ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనా వెంకన్నకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఆచార్య కొక్కొండ విజయబాబుకు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :

కేయూ చరిత్ర టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి చెందిన సీనియర్ ప్రొఫెసర్ కొక్కొండ విజయబాబు పదవీ విరమణ సందర్భంగా స్కాలర్లు ఘనంగా సన్మానించారు. డాక్టర్ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ఆచార్య పాపిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రొఫెసర్ విజయబాబు వద్ద దాదాపు 24మంది పిహెచ్‌డీ చేయడం జరిగిందని, వారు ఇప్పుడు వివిధ కళాశాలలో యూనివర్శిటీలలో అధ్యాపకులుగా టీచర్లుగా కొనసాగుతున్నారన్నారు. విజయబాబు కృషి సహకారంతో ఎంతో ఉందని కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్య దానందం, ఆచార్యమనోహర్, ఆచార్యసురేష్‌లాల్, శంషుద్దీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి సాయి మందిరాలు ముస్తాయి

పరకాల, జులై 2, ప్రభాతవార్త

గురుపౌర్ణమి సందర్భంగా పరకాల డివిజన్‌లోని సాయి మందిరాలు వేడుకలకు ముస్తామయ్యాయి. షిరిడీ సాయి నాథుని సద్గురువుగా భావించి భక్తులు పూజించడం సంప్రదాయంగా వస్తున్న నేపథ్యంలో సాయి మందిరాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు షిరిడీ సాయి సేవా సమితి సభ్యులు ఏర్పాట్లు చేశారు. పట్టణం లోని శ్రీ షిర్డి సాయినాథ్ మందిరం, సత్యసాయి మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఆల య కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. స్థానిక ఆల యంలో గురుపౌర్ణమి వేడుకల కోసం కమిటీ సభ్య లు ఆలయంలో విద్యుత్ దీపాల అలంకరణ పనులు చేపట్టారు. భారీ స సంఖ్యలో భక్తులు వస్తారని అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు.

# రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి



ప్రభాతవార్త- హన్మకొండ:

31 డివిజన్ న్యూశాయంపేట బస్‌స్టాప్ కూడలి ఇందిరాగాంధీ విగ్రహం నుండి శాయంపేట రైల్వే ట్రాక్ వరకు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని న్యూశాయంపేటలోని ప్రధాన రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆదివారం శాయంపేటలోని బస్టాండు కూడలి వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ కాజీపేట మండల కార్యదర్శి తోట మల్లేషం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ న్యూశాయంపేట హంటర్ రోడ్డు 31 డివిజన్‌లోని ఇందిరాగాంధీ బస్టాండ్ కూడలి నుండి రైల్వే ట్రాక్ వరకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని బడ్జెట్ కూడా కేటాయించి శిలా శాసనం ప్రారంభం చేసి సంవత్సరాలు గడిచినా రోడ్డుకు అతిగతి లేదు. గ్రేటర్ కార్పొరేషన్ అధికారులకు అనేక సార్లు వినతులుఎ వచ్చినప్పటికి కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో చిగురు శ్రీనివాస్, కుమార్, భాగలక్ష్మి, మూర్తి, లక్ష్మణ్, భాగ్య, వసంత, రాజు, శ్రీను, రమేష్, రాణి, కవిత, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ దాతలు.. డాక్టర్లు - ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్‌లు సీఏలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :



ప్రాణ దాతలు.. డాక్టర్లు - ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్‌లు సీఏలు అని వాసవిక్లబ్ రీజియన్ 4చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. వాసవిక్లబ్ క్వీన్ వనిత హన్మకొండ అధ్యక్షులు తాటికొండ కృష్ణవేణి అధ్యక్షతన కాకతీయ కాలనీ, శ్రీసీతారామంజనేయ స్వామి దేవస్థానం హన్మకొండలో నిర్వహించిన డాక్టర్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్‌డేలో ముఖ్య అతిథిగా విచ్చేసి సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గన్ను కృష్ణమూర్తి, ప్రముఖ సర్జన్ డాక్టర్ వి.నరేష్‌కుమార్, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ ఆర్‌మౌనికను శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. సన్మాన గ్రహీతలు క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ప్రథమ మహిళా శైలజ వల్లాల, క్లబ్ కార్యదర్శిని గట్టు ధనలక్ష్మీ, కోశాధికారి జిడిగం అర్చన, క్లబ్ సభ్యులు నాగరాణి, సౌజన్య, అర్చన, సంధ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట లూటీ!

### -విచ్చల విడిగా వివిధ ప్రాంతాలకు!

### -మొరం అమ్మబడును..

### అగ్వా ట్రాక్టర్ రూ.600





పరకాల- ప్రభాతవార్త:

పరకాల పట్టణం నడిబొడ్డున గల దామెర చెరువు అభివృద్ధి పేరా లూటీకి గుడి అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధి అండతో మహిళా ప్రజాప్రతినిధి భర్త దామెర చెరువు మొరం ధర అగ్వనే ట్రాక్టర్ మొరం ధర రూ.600లకే సరఫరా చేస్తున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇతర ప్రాంతాలకు సైతం మొరం అక్రమంగా తరలుతోంది. దీంతో ట్రాక్టర్ల దాటి ప్రధాన రహదారులన్నీ రద్దీగా మారి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. పరకాల దామెర చెరువు నుంచి వివిధ ప్రాంతాలకు ఆయా గ్రామాల వారు తమ ట్రాక్టర్లతో మొరం తరలించుకుంటున్నారు. దానికి అదనంగా రేట్ తీసుకున్నట్లు సమాచారం. పరకాల, ప్రాంతంలో ధర తక్కువ కావడంతో కొందరు ముందస్తుగా డంపు చేసుకుంటున్నారు. గతంలో ట్రాక్టర్లతో మొరం తరలించుకుంటున్నారు. దానికి అదనంగా రేట్ తీసుకుంటున్నట్లు సమాచారం. పరకాల ప్రాంతంలో ధర తక్కువ కావడంతో కొందరు ముందస్తుగా డంపు చేసుకుంటున్నారు. గతంలో ట్రాక్టర్ మొరం ధర రూ.1300లు ఉండేది. అలాంటిది దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా రూపాంతరం చెందిన నేపథ్యంలో అభివృద్ధి పేర దానిని రిజర్వాయర్‌గా మార్చారు. ఈ క్రమంలో దామెర చెరువులో నీరు నిలువ ఉండేలా చెరువు శిఖంలోని మొరం తవ్వి తరలిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం దామెర చెరువులో మొరం అక్రమంగా తరలిస్తున్నారని కాంగ్రెస్ బిజెపి నాయకులు అడ్డుకున్న ఆదాంతాలు ఉన్నాయి. పై అధికారులకు ఫిర్యాదు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం అధికారికంగా మొరం తరలింపు కొనసాగుతోంది. యదేచ్ఛగా మొరం దందా కొనసాగుతోందని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

### కౌన్సిలర్‌కు 30 ట్రాక్టర్‌లు....?

అధికార పార్టీ కౌన్సిలర్‌కు ఒక్కొక్కరికి 30 ట్రాక్టర్ల మొరం తీసుకోవడానికి బడా నేత ఆదేశించినట్లు సమాచారం. తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా పంపకాలు జరిగినట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొందరు కౌన్సిలర్‌లు అమ్ముకోగా మరికొందరు సొంతానికి వాడుకున్నట్లు తెలిసింది. కాగా అభివృద్ధి పేరా జరుగుతున్న లూటీలో కౌన్సిలర్‌లకు వాటా అందినట్లు ఇక్కడ ఆరోపణలు వినవస్తున్నాయి. అయితే లోతట్టు ప్రాంతాలకు చెందిన కౌన్సిలర్‌కు తమకు కేటాయించిన మొరంను ఆయా ప్రాంతాల తోతట్టు ప్రదేశాల్లో పోయాల్సి ఉండగా అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

## కార్యకర్తల సంక్షేమం కోసమే సభ్యత్వం బీమా

పరకాల, జులై 2, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించి ముఖ్యమంత్రి కేసిఆర్ కార్యకర్తలకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పరకాల పట్టణానికి చెందిన చుక్క రాజు, మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన అబ్బు ఎల్లారెడ్డి కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే నివాసంలో రూ.2లక్షల పార్టీ ప్రమాదబీమా చెక్కును అందజేశారు. రాజు, ఎల్లారెడ్డి ఇటీవల ప్రమాధవశాత్తు మృతిచెందారు. ఇరువురికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో రెండు లక్షల రూపాయల బీమా మంజూరైనట్లు తెలిపారు. చెక్కును మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, కౌన్సిలర్‌లు ఒంటేరు సారయ్య, దామెర మొగిళి పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు ఉపాధి అవకాశాలు లేవు

**- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిధులు, నిరుద్యోగబృతి ఎక్కడ..?**

**- డబుల్ బెడ్ రూం ఇండ్లు ఏమయ్యాయి..!**

**- మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి**



**నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త**

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని సక్రమంగా అమలుచేయక ప్రజలకు జరిగిన అభివృద్ధేమి లేదని మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం బోజ్యానాయక్ తండా, బానోజీపేట, చంద్రయ్యపల్లె, రాజేశ్వర రావుపల్లె గ్రామాలలో హాత్ సే హాత్ జోడో యాత్రలో దొంతి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణ రాష్ట్రంలో యువత పరిస్థితి దారుణతంగా తయారైందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా నిరుద్యోగ బృతి ఇస్తానని చెప్పి మోసం చేసిన కేసిఆర్ వల్ల యువత భవిష్యత్తు అధికారంలోకి వెళ్లిపోయిందని అన్నారు. కోటి రతనాల వీణ నా తెలంగాణ అని అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు సకాల జనుల అభీష్టనం మేరకు సోనియమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే, నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో రాష్ట్ర ప్రజలకు మోసం చేసింది కేసిఆర్ గారని ప్రజలకు వచ్చించారన్నారు. ముఖ్యంగా దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాల భూమి అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, కొంటికొక ఉద్యోగం, కేటీ టూ పీజీ ఉచిత నిర్భంద విద్య రైతు రుణమాఫీ రైతులకు పంట రుణాలు, రైతులకు పట్టాలు, పోడు భూములకు పట్టాలు, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ నిరుద్యోగ భృతి లాంటి పథకాలు ఇస్తానని నమ్మించి కేసిఆర్ తెలంగాణ ప్రజల గొంతును కోశారన్నారు. నిరుద్యోగులందరికి నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి హామి ఇచ్చి రెండవ సారి ఎన్నికల్లో గెలిచిన కేసిఆర్ హామీని నెరవేర్చకుండా యువత భవిష్యత్తుతో చలగాటం ఆడారని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్సుమెంట్ ఇవ్వకుండా విద్యార్థుల ఉన్నత చదువులను కూడా నాశనం చేశారని అన్నారు. అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇస్తానని చెప్పి తొమ్మిది ఏండ్లు అయిన ఇప్పటికి ఇండ్లు ఇవ్వక పేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇప్పటికి అయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు మోసపూరిత వాగ్ధానాలను సమ్మె స్థితిలో లేరని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ అర్హులైన పేదలకు 5లక్షల రూపాయలతో ఇండ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉద్యోగ నోటిఫికేషన్లు, తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు, యువతకు ఉపాధి అవకాశాలు, పంటలకు గిట్టుబాటు ధర నిరుద్యోగ బృతిలాంటి పథకాలతో పేదరిక నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తామని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

# నర్సంపేట వార్త

## సాయిచందకు ఘన నివాళి



**చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త**

ఉద్యమకారుడు కళాకారుడైన వేద సాయిచంద్‌కు ఆదివారం చెన్నారావుపేటలో ఘనంగా నివాళ్లర్పించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ కళాకారుడైన సాయిచంద్ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ యువ కళాకారుడు, ఉద్యమకారుడు ఇలా అకాల మరణం చెందడం ఎంతో బాదాకరమన్నారు. ఈ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు బర్ల దేవదాసు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట్ట సాంబయ్య, యాకూబ్, సామ్యేల్, కొనకటి రవి, తీగల అశోక్, ఉప్పునూతుల రాజు, రంపీస రాజేందర్, వెంకటస్వామి, జంగిలి కిరణ్, మందుల సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం



**చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆర్ధిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన పొన్నాల ఎల్లమ్మ రెండు కిడ్నీలు పాడై తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంది. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో స్థానిక బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్రి సుదర్శన్‌గౌడ్ ఆధ్వర్యంలో బాదితురాలును పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూపాయలు పదివేల ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి మొగిళి రమాదేవి, కేశవరెడ్డి, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, దేవ్‌సింగ్, రవీందర్, గుర్రం రవి, అబ్బదాసి భాస్కర్, వీరస్వామి, సారంగం, నారాయణ, బండి రమేష్, తదితరులు ఉన్నారు.

# ప్రజా ఘర్జనకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త**

ప్రజా ఘర్జనమహాసభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం మండలం నుండి తరళివెళ్లారు. పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండగా ఖమ్మంలో కాంగ్రెస్ మహాసభ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ యువ నేత రాహుల్‌గాంధీ వస్తున్నందున ఆ మహాసభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరళివెళ్లారు. ఈ మేరకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, తూటి రమేష్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, ఉపసర్పంచ్ వీరన్న, బోనగిరి స్వామి, లావుడ్య వెంకటేష్ తదితరులు వెళ్ళారు. అలాగే లింగాపురం గ్రామంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ సర్పంచ్ తప్పెట రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో లింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, మాజీ పిఏసీఎస్ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, చిన్న గురిజాల ఉపసర్పంచ్ రాగిరి కమలాకర్, మాజీ డైరెక్టర్ తప్పెట సూరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామగోని సూరయ్య, పండుగ నరేందర్, వెంగళదాసు రామ్మూర్తి వెనుకతల ఇంద్రయ్య, అమిరెడ్డి, కర్ణాకర్, కందిరవి, తాడెం శంకర్, ముత్యాల మల్లయ్య, ముత్యాల శ్రీనివాస్, నిమ్మనబోయిన యాకయ్య, మైదం సతీష్, మూగల రాజుకుమార్, అజ్మీర రమేష్, ముదిగొండ బాబు, తప్పెట కోటేశ్వర్, తప్పెట అఖిల్, గడ్డం వేణు, రెడ్డబోయిన నాగరాజు తదితయిలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డుకు చెందిన రాదారపు వీరమ్మ మరణించగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి కౌన్సిలర్ ములుకల వినోదసాంబయ్య, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు రాదాపు ప్రవీణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన రవికుమార్‌కు సన్మానం



**దుగ్గొండి, జులై 2, ప్రభాతవార్త**

కాకతీయ యూనివర్సిటీలో గణిత శాస్త్రంలో డాక్టరేట్ పొందిన ఆళ్ల రవికుమార్‌ను తిమ్మంపేట గ్రామ సర్పంచ్ బోడ విద్యాసాగర్ ఆధ్వర్యంలో వారి స్నేహితులు, ఆదివారం సన్మానించారు. సర్పంచ్‌తో పాటు రవికుమార్, స్నేహితులు, ఎస్‌కే. సర్దార్, సోమ భాస్కర్, రడం శ్రీనివాస్, ఎస్‌కే. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన గౌడ సంఘం కులపెద్ద



**చెన్నారావుపేట, జులై 2, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయి గూడెం గ్రామానికి చెందిన గౌడ సంఘం కుల పెద్ద ఆదివారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటి వరకు బుచ్చిరాములు టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. కాగా టిఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారిని మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, చిప్ప ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ములుగు వార్త

# 10వ తేదీ నుండి పాఠశాలల్లో వంటలు బంద్

**10 నుండి పాఠశాలల్లో వంటలు బంద్**

**7వ తేదీన ములుగు కలెక్టరేట్ ముట్టడి**

**రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్**

ములుగు, జూలై 2, ప్రభాతవార్త : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు పాఠశాలల్లో ఈ నెల 10 వ తేదీ నుండి వంట చేయడం నిలిపివేయాలని సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి జిల్లా కమిటీ సమావేశం సామల రమ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులకు 9 నెలలుగా వంట బిల్లులు, గుడ్డు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఫిబ్రవరి 2022 లో ప్రకటించిన రూ. 3 వేలు గౌరవ వేతనం సంబంధించిన జీఓ నెంబర్ 8ని 2023 ఫిబ్రవరి లో విడుదల చేసినప్పటికీ ఇంతవరకు పెంచిన వేతనాలు రావడం లేదని అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం ప్రభుత్వమే నేరుగా సరుకులు తదితర వస్తువులు అందిస్తామని ఇప్పటికీ అందించడలేదని ఆయన ఆవేదన చెందారు. ప్రస్తుత మెనూ ప్రకారం వంట కార్మికులనే సరుకులు తీసుకువచ్చి వండమని ప్రధానోపాధ్యాయులు చెప్పడం అన్యాయమని తెలిపారు. పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వంట సరుకులు, కోడిగుడ్లు, గ్యాసులు, వంట పాత్రలు, తదితర సామాగ్రి మొత్తం ప్రభుత్వమే వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇవన్నీ పదవ తారీకు వరకు అందించకపోతే నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగా 7 వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట వంట కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా చేయాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, ప్రధాన కార్యదర్శి గునా ్ల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, సభ్యులు సరోజ, ఫర్వీణ, ఉమా, పోచమ్మ, ప్రమీల, రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వలు డిమాండ్లతో కూడిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు.

# కులవృత్తుల సహాయంలో దళారుల దందా షురూ ?

**రూ.20 వేలిస్తే లక్ష రూపాయలు**

**లబ్ధిదారులు మోసగాళ్ల మాటలు నమ్మవద్దు**

**తస్మాత్ జాగ్రత్త అంటున్న సంబంధిత అధికారులు**

ములుగు, జూలై 2, ప్రభాతవార్త : మీకు లక్ష రుపాయల ఆర్థిక సహాయం రావాలంటే మాకు రూ.20 వేలు ఇస్తే చాలు మీకు డబ్బులు వచ్చినట్లే.., ఆన్‌లైన దరఖాస్తు చేసుకున్న స్లిప్ ఇస్తే చాలు అంతా మేమే చూసుకుంటాం.., మీకు డబ్బులు రాకుంటే మమ్మల్నీ అడగండి.., అంటూ గ్రామాల్లో దళారులు తమ దందాకు తెరలేపారు. ఇలాంటి వారి మోసపూరిత మాటలు నమ్మవద్దని, తస్మాత్ జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు పేర్కొంటున్నప్పటికీ కొంత మంది అమాయక ప్రజలు దళారుల మోసాల వలలో చిక్కుకుంటున్నారు. ములుగు జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఉంటుందనే నెపంతో కొంత మంది జిల్లా స్థాయి అధికారులు లబ్ధిదారులను అప్రమత్తం చేసినప్పటికీ గ్రామాలలో ఉన్న చోటా మోటా నాయకులు తమ దందాను యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద చేతి, కులవృత్తుల వారికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందజేయడంలో నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించనుంది. ఇదే అదనుగా నోటిఫికేషన్ ప్రకటించినప్పటి నుండి కొంత మంది దళారులు అమాయక ప్రజలను మభ్యపెట్టి వారికి ఆర్థిక సహాయం అందేలా పైరవీ చేస్తామని, ఇందుకు గాను రూ. 10 వేల నుండి రూ. 20 వేల వరకు తమకు అప్పగించాలని బాహాటంగా అంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ఆర్థిక సహాయం అందజేయడంతో అంతా ఆన్‌లైన్ అవడంతో ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని అధికార యంత్రాంగం పేర్కొంటుంది. జిల్లాలో రజక, నాయీ బ్రహ్మణ, విశ్వబ్రహ్మణ, శాలివాహన, కుమ్మరి, మేదరి, మేర, కమ్మరి తదితర కులవృత్తుల వారు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు ములుగు జిల్లాలో 9 మండలాలు కలిపి 5,588 లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ములుగు 1230, మంగపేట 1051, వెంకటాపూర్ 802, వెంకటాపురం 505, వాజేడు 361, కన్నాయిగూడెం 275, గోవిందరావుపేట 691, ఏటూరునాగారం 339, తాడ్వాయి 334 మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే దరఖాస్తుల ప్రారంభం నుండే దళారులు రంగ ప్రవేశం చేసి ప్రజల అమాయకత్వాన్ని సొమ్ముచేసుకునేందుకు యత్నిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికలో సర్పంచ్‌తో పాటు గ్రామ స్థాయి అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఎంపీడీఓలకు పంపిస్తే వారు జిల్లా బీసీ కార్పోరేషన్ అధికారులకు, అక్కడి నుండి కలెక్టర్‌కు చేరుకుంటాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్, బీసీ కార్పోరేషన్ ఈడీ, డీఆర్‌డీఏ పీడీ ఇతర అధికారులు కమిటీ లో ఉంటారు. అన్ని అర్హతలు సరిగా ఉన్న నిజమైన లబ్ధిదారులనే ఎంపిక చేసి వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందుతుంది. ఈ నేపథ్యంలో ఇంత తతంగం ఉండగా దళారులు, సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను మేనేజ్ చేస్తామని, ఉన్నతాధికారుల ద్వారా రుణం మంజూరు చేయిస్తామని చెప్పి డబ్బులు దండుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఏదీ ఏమైనా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంలో ఎవరు కూడా దళారుల వద్దకెళ్లి మోసపోకుండా ఉండేందుకు అధికారులు కూడా వారికి గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆపదలో సహాయం చేయడం అభినందనీయం



ములుగు, జూలై 2, ప్రభాతవార్త : ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించిన సర్వాపూర్ గ్రామానికి చెందిన ఈక లక్ష్మయ్య కు ఆర్థిక సహాయం ఇవ్వాలని అంబేద్కర్ గ్రూపు సభ్యుడు కుమార్ కోరగానే సభ్యులు స్పందించి రూ. 24 వేల నగదు సమకూర్చి దానితో పాటు క్వింటాలు బియ్యం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన రవిగౌడ్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, సర్వాపూర్ ఉపసర ్పంచ్ బాగే రాజు, ఈక కుమార్, దబగట్ల శోభన్, ఈక నారాయణ, రేణుక, గుమ్మడి విజయ పాల్గొన్నారు.

## సీతక్క నేతృత్వంలో జనగర్జనకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



ములుగు, జూలై 2, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభకు ములుగు జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. జనగర్జనకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ రావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క నేతృత్వంలో జిల్లాలోని 9 మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం వివిధ రకాల వాహనాలలో తరలివెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కా ంగ్రెస్ పార్టీలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులు జనగర్జన సభలో రాహుల్ సమక్షంలో చేరికలు జరిగాయి. ములుగు ప్రాంతం నుండి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పోయారు. ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాలు ఖమ్మంలోని భద్రాచలం నియోజకవర్గంలోకి రావడంతో పాటు ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పార్టీ శ్రేణులు ఉన్నాయి. దీనితో ఎమ్మెల్యే సీతక్క పిలుపుతో కార్యకర్తలు, పార్టీ నాయకులు ఉదయం నుండే ఖమ్మం వెళ్లారు.

## జెడ్పి చైర్ పర్సన్‌కు ఘన స్వాగతం



ఏటూర్‌నాగారం, జూలై 2, ప్రభాతవార్త: ములుగుజిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతికి ఏటూర్‌నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ ఘన స్వాగతం పలికింది. జెడ్పి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి మొదటి సారిగా ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి విచ్చేయడంతో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జె డ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపిపి అంతంటి విజయ, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కావిరి చిన్న కృష్ణ, పీఏసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, ఎంపీటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ సీఎంకేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి మోడల్‌గా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్ 3వ సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. అనంతరం పలువురు మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తామంతా కంకణబద్ధులమై పార్టీ కోసం పని చేస్తామని, పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సూచనలను తూచా తప్పకుండా అనుసరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన గర్జనకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఏటూర్‌నాగారం, జూలై 2, ప్రభాతవార్త: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించన జన గర్జన సభకు ఏటూర్‌నాగారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్‌లు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జన గర్జన భారీ బహిరంగ సభకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖార్గేలు హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయని తెలిపారు. సభకు తరలి వెళ్లిన వారిలో జిల్లా నాయకులు ఎండి. ఖలీల్ ఖాన్, ఎంపీటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, మండల అధికార ప్రతినిధి వావిలాల నర్సింహారావు, చిన్న యల్లయ్య, చెన్నూరి బాలరాజు, రియాజ్, గౌస్, బందారు లక్కీ, సులేమాన్, వసంత, శ్రీనివాస్, సరికొప్పుల శ్రీను, రామయ్య, మధుబాబు, రామ్ గోపాల్, తదితరులున్నారు.




## మాజీ సైనికుల సమైఖ్య రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ మాచర్ల భిక్షపతి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మాజీ సైనికుల సమైక్యరాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ మాచర్ల భిక్షపతి ముదిరాజ్ ఆదివారం సికింద్రాబాద్‌లోని అమృతవాణి ఫంక్షన్‌హాల్‌లో కెప్టెన్ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 33జిల్లాల తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల జనరల్ బాడీ సమావేశం నూతనంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టరన మాజీ కల్నల్ మాచర్ల భిక్షపతి తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైనందున మాజీ సైనికులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# రిటైర్డ్ ఎంపీడీవో హత్యవెనుక ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలి




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్యవెనుక ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్‌చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య తోకలిసి కనకారెడ్డి మాట్లాడుతూ భూకబ్జా ఖూనీకోర్ గిరబోయిన అంజయ్య భార్య భాగ్యలక్ష్మిని జనగామ జడ్పీవైస్ చైర్‌పర్సన్ పదవినుంచి బర్తరఫ్ చేయాలని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన నైతికతను నిరూపించుకోవాలని, అదేవిధంగా గంగరబోయిన సుభద్ర దారుణ హత్యవిషయంలో జనగామ ఆస్పత్రి డాక్టర్ ఇచ్చిన తప్పుడు నివేదిక వెనుక జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ సుగుణాకర్‌రాజు పాత్ర ఉన్నట్లు అనుమానం ఉందని ఆరోపించారు. సుభద్ర పోస్టుమార్టం విషయంలో తప్పుడు రిపోర్టు ఇచ్చిన వైద్యుడు డాక్టర్ రాహులన, డాక్టర్ ప్రదీప్‌లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్, అలాగే తెలంగాణ మెడికల్ కౌన్సిలన డాక్టరన సుగుణాకర్‌రాజును ఆరునెలలపాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులుజారీ చేసినా నేటికీ విధుల నుంచి తొలగించకపోవడం చూస్తుంటే తెలంగాణ మెడికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి అలాగే హెల్త్ మినిష్టర్ హరీష్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దీని వెనుకాల పాత్ర ఉన్నట్లు అనిపిస్తుందని సీపీఎం నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ డాక్టర్లు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా వివరించాలని సూచించారు. విలేకరుల సమావేశంలో డీవైఎఫ్ఐ కార్యదర్శి దూసరి నాగరాజు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్వి సురేష్‌నాయక్, కనకాచారి పాల్గొన్నారు.

# జనగామ వార్త

## పారదర్శకంగా ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ

### -కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వరన దిడ్డి నవీన్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల మొదటిస్థాయి తనిఖీ ప్రక్రియను నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ దిడ్డి నవీన్ తెలిపారు. జిల్లాలో మూడు నియోజకవర్గాలు 857పోలింగ్‌కేంద్రాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల తనిఖీ ప్రక్రియ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల విభాగం సిబ్బందిచే గత నెల 24నుంచి జూలై 4వరకు నిర్వహించబడుతుందన్నారు. ఈ తనిఖీలను శని, ఆదివారాలలో కేంద్ర ఎన్నికల సంఘం అబ్జర్వర్ దిడ్డి నవీన్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా ఉప ఎన్నికల అధికారి ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు జిల్లాలోని అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల మొదటి స్థాయి తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ తనిఖీలు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్లచే ఈవీఎం మిషన్ల తనిఖీ ఎలాంటి అపోహలకు సందేహాలకు తావులేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. మొదటిస్థాయి తనిఖీల్లో భాగంగా రేపు, ఎల్లుండి ప్రజాప్రతినిధుల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ మాక్ పోలింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులు వారి వారి సందేహాలను స్వయంగా నివృత్తి చేసుకోవచ్చని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ మాక్ పోలింగ్‌లో పాల్గొనాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం తహసీల్దార్ బి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యా లైమ్ లైట్ అవార్డు అందుకున్న జైన రమేష్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు ఉమ్మడి రాష్ట్రాలలో నిర్వహించినటువంటి వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ప్రధానోత్సవం శనివారం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ జేఆర్సీ కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల్లోని పలు ప్రముఖ వాణిజ్య సంస్థలు ప్రధానం చేశాయి. అందులో ముఖ్యంగా వాసవి గ్రూప్ ఆఫ్ కంపెనీస్, మానేపల్లి జ్యువెలర్స్, ఇమ్మడి టీవీ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ అవార్డ్స్ నందు రెండురాష్ట్రాల్లో మోస్ట్ పాపులర్ వైశ్య మెన్ అనగా వైశ్యుల్లో ఎక్కువ ప్రజాదరణ పొందిన పురుషుడు విభాగం ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో రెండురాష్ట్రాల నుంచి 78మంది నామినేషన్ అయ్యారు. మొదటి ఐదుగురుకి అవార్డ్సును ప్రధానం చేశారు. అందులో భాగంగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఆర్యవైశయ ముద్దుబిడ్డ జైన రమేష్ 7,777ఓట్లు పొంది నాల్గవ స్థానం పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, పర్యాటక శాఖ పూర్వ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా అవార్డును పొంది సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ప్రముఖ హీరో సుమన్, దర్శకులు ఎస్‌వీ.కృష్ణారెడ్డి, ప్రముఖ వైశ్య పెద్దలు కోలేటి దామోదర్‌గుప్తా తదితరుల చేతుల మీదుగా అవార్డును జైనరమేష్ స్వీకరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందినందుకు చాలా ఆనందంగా ఉందని, తనపై అత్యంత ప్రజాదరణ ఉండడం వల్ల అంతేబాధ్యత కూడా తనపై ఉందని, ఇంకా రెట్టింపు ఉత్సాహంతో సమాజ సేవలో పాల్గొని తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియచేశారు. కార్యక్రమంలో పజ్జూరిగోపయ్య, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, బిజ్జాల నవీన్‌కుమార్, మర్యాల అశోక్, గాదే వేణు, శర్విరాల ఉపేందర్, తొడుపునూరి ప్రసాద్, బచ్చు అశోక్, హరీష్, నటరాజ్, రామకృష్ణ, కృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

## జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక



**జనగామ, జూలై 2 ప్రభాతవార్త :**
స్థానిక బతుకమ్మ కుంట వైఎస్ ఎస్ ఆర్ లయన్స్ భవన్‌లో జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అడ్హాక్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పింగిల్ రమేష్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా అర్జున, పద్మశ్రీ, ద్రోణచార్య అవార్డు గ్రహీత భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్, తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి పుల్లెల గోపిచంద్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత రాష్ట్రంలో బ్యాడ్మింటన్ క్రీడకు ఆదరణ పెరిగిందని అనేకమంది క్రీడాకారులు శిక్షణపొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి అనేక పథకాలు సాధించారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని జనగామ జిల్లా క్రీడాకారులు రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గోపగోని సుగుణాకర్,ప్రధాన కార్యదర్శిగా కైరిక హనుమంతరావు, కోశాధికారిగా మర్యాల రమేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా మైకేల్ కార్యవర్గ సభ్యులుగా తిప్పారపు శ్యాం, కానుగంటి శేఖరన, కుర్నాల అనిల్‌కుమారన, గజ్జెల రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ట్రేజరర్ కె.పాణిరావు, వరంగల్ జిల్లా ట్రెజరర్ డి.నాకిషన్, సంయుక్త కార్యదర్శి కొమ్ము రాజేందరన, శ్రీనివాస్‌రెడ్డి, గంగిశెట్టి మనోజ్‌కుమారన, అశోక్, రవి, వినోద్, మనోహర్, హరీష్ పాల్గొన్నారు.

## విశ్వగురువుగా భారత్‌ను తీర్చిదిద్దిన మోడీ



**కొడకండ్ల, జూలై 2 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం మేరా బూత్ మజ్బూత్ బూత్ హై కార్యక్రమంలో భాగంగా తమిళనాడు నుంచి విచ్చేసిన సల్పకాల విస్తారక్ ఆ రాష్ట్ర బూత్ సశక్తికరన్ ఇన్‌చార్జి టి.రాజేష్‌కుమార్ హాజరై మండలంలో పర్యటన చేస్తూ మండలకేంద్రంలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశంలోని 80కోట్ల మంది ప్రజలకు గత మూడుసంవత్సరాల నుంచి ఉచితంగా రేషన్ బియ్యం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు ఆర్థికసంగం నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం ద్వారానే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రధాని మోడీ తీసుకొచ్చిన సంస్కరణలు, తెలిపారు. దేశం కొన్ని రోజుల్లో ప్రపంచానికి నరేంద్రమోడీ నేతృత్వంలో విశ్వగురువుగా అవతరించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి సోమన్న, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజాల శ్రీనివాస్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు పనసరాములు, దామెర ఆంజనేయులు, హరిబాబు, సురేష్‌గౌడ్, కప్పల నాగయ్య, చిట్టిమల్ల రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ జనగామ నూతన జిల్లా కన్వీనర్‌గా తోట హృతిక్‌సాయి




**జనగామ టౌన్, జూలై 2 ప్రభాతవార్త :**
ఏబీవీపీ ప్రాంత అభ్యాసవర్గ ఇటీవల పాలమూరులో నిర్వహించారు. ఈ అభ్యాసవర్గలో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జానారెడ్డి జనగామ నూతన జిల్లా కన్వీనర్‌గా తోట హృతిక్‌సాయి ని నియ మిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విద్యారంగ సమస్యలపట్ల అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. గతం కళాశాల ప్రెసిడెంట్‌గా నగర కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారన్నారు. హృతిక్‌సాయి ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ థర్డ్ ఇయర్ చదువుతున్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యలపై ఉద్యమిసానతరని ఆశిస్తూ జిల్లా కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం హృతిక్‌సాయి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అద్యక్షులు జానరెడ్డి, తన కు సహకరించిన వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగాఎన్నికైన హృతిక్‌సాయి కి పొన్నాల రమేస్, గుంటుపల్లి కార్తికన, వంశీ, అరవింద్, ఉమేష్, నవీన్, అజయన, ఉదయ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేత

### వరంగల్ సికింద్రబాద్ పుష్ పుల్ రైలును పునఃప్రారంభించాలి
### వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపించాలి
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ జూలై 2 ప్రభాతవార్త:**

వరంగల్ నుండి సికింద్రబాద్ పుష్ పుల్ రైలును గతంలో మాదిరిగా పున:ప్రారంభించాలని ఆదివారం కేంద్ర మంత్రివర్యులు పర్యటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మాత్యులు గంగపురం కిషన్ రెడ్డికి వినతి పత్రం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అందజేశారు. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈనెల 8న వరంగల్ విచ్చేస్తున్న సందర్భంగా సభా స్థల పరిశీలన జన సమీకరణ కొరకై వరంగల్‌కు వచ్చిన కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డికి వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పుష్పుల్ గతంలో మాదిరిగా యధావిధిగా నడపాలని నగర ప్రజల పక్షాన విజ్ఞప్తి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక నిధులతో అభివృద్ధికి సహకరించాలని బిజెపి స్థితి గతులపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### విరమణ పొందిన చెరుకు వెంకన్నకు ఘన సన్మానం
### పోపా జాయింట్ సెక్రెటరీ బత్తుల సత్యం



**వరంగల్ జూలై 2 ప్రభాతవార్త:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి తప్పనిసరి పదవి విరమణ ఉంటుందని పోపా జాయింట్ సెక్రెటరీ బత్తుల సత్యం అన్నారు. ఆదివారం శివనగర్‌లోని శ్రీ సీతారాచంద్ర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విశ్రాంత ఉద్యోగి ఆర్టీసి ట్రాఫిక్ డిప్యూటీ సూపరిండెంట్ చెరకు వంకటేశ్వర్లు పదవీ విరమణ కర్యాక్రమంకు బత్తుల సత్యం ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ చెరుకు వెంకటేశ్వర్లు ఆర్టీసిలో కండక్టర్‌గా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి అనతికాలంలోనే డిప్యూటి సూపరిండెంట్‌గా ఎదిగి జూన్30న పదవి విరమణ పొందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో చేరాల లక్ష్మణ్, విశ్రాంత ప్రభుత్వ ఎక్సైజ్ ఉద్యోగి సదానందం, శ్రీదర్, కోటీశ్వర్, కృష్ణ, రవి, నందు, పెరుగు శ్రీనివాస్, కోడం ప్రతాప్ కుటంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**మామునూర్ జూలై 2 ప్రభాతవార్త:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8 తేదిన హన్మకొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహించాడానికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ను బిజెపి పరకాల నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయ్ చెందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి తదితరులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఆనంతరం ఉమ్మడి జిల్లా లోని పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఖిలా వరంగల్ మండలంలో ని పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరూరి



**మామునూర్ జూలై 2 ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, వినాయక నగర్ కాలనీలలో 50లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం 5అక్షలతో చేపట్టిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అబ్ధిదారులకు 2లక్షల 20వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు అందజేసి విలీన గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ అధ్యక్షులు స్పందన్ గౌడ్, దోపతి జయపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ షణ్ముఖ రెడ్డి, రైతు బందు సమితి మండల కోఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, పోశాల సదానందం డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలకు గాలికి వదిలేసిన బిజెపి పార్టీ

### సభలు కాదు హామీలు నెరవేర్చండి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్వఇప్ వినయ్‌భాస్కర్, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఆరూరి రమేష్, వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు మేయర్‌తో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయపరంగా తెలంగాణకు దక్కాల్సిన హక్కులను బిజెపి మర్చిపోయిందని వభజన చట్టం హామీలో ఉన్న బయ్యారం హుక్కు పరిశ్రమ ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ట్రైబల్ యూనివర్సిటీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఊసే మరిరాచరని ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి మళ్లీ ఓరుగల్లులో సభలు నిర్వహిస్తున్నారని వారు మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ వారైనా సభలు సమావేశాలు ఎవరైనా పెట్టుకోవచ్చునని ప్రజలకు ఇచ్చిన హామీలకు తప్పకుండా సమాధానం చెప్పాలని ఎమ్మెల్యేలు అన్నారు. సమవేశంలో భాగంగా తూర్పు ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ చెప్పినట్లు ఓరుగల్లు ప్రజలకు క్షమాపణ చెప్పి మోడీ వరంగల్ గడ్డపై రావాలని ఎమ్మెల్యే అన్నారు. ఇచ్చిన హామీలపై రోజుకో మాట మారుస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ప్రజలను మభ్యపెట్టి బిజెపి నాయకులు ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బిజెపి గల్లీ గల్లీనా వారిని అడ్డుకునే రోజులు వచ్చాయని ఎమ్మెల్యే అన్నారు. బిజెపి ఎమోడి ప్రభుత్వం దేశంలో అన్ని రంగాల ప్రజలను ఆగం చేస్తుందని ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బిజెపి రోజులు దగ్గరపడ్డాయన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేంతవరకు మా పోరాటం కొనసాగూనే ఉంటుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పేర్కొన్నారు.





# అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి
### 12వ డివిజన్‌లో క్షేత్ర స్థాయిలో పర్యటన



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

బల్దియా పరిధిలోని 12వ డివిజన్‌లో గల వీవర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ ఫేజ్-2లో మేయర్ ఆదివారం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పరిశీలించిన అనంతరం డివిజన్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు అంచనాలు సిద్దం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డాక్టర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌తో పాటు డ్రైన్‌లు, రోడ్‌లు వంటి అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు తయారు చేయాలని డీఈని ఆదేశించారు. ఇదే ప్రాంతంలో డ్రైనేజీలో చెత్త తొలగింపునకు డీ- సిల్టింగ్ ప్రక్రియ చేపట్టాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజుయాదవ్, డీఈ.సారంగం, బల్దియా అధికారులు, కాంట్రాక్టర్ సుధాకర్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రజలు సమస్యల వలయంలో జీవిస్తున్నారు

### మాజి ఎమ్మెల్యే చాడవెంకట్ రెడ్డి



**ఎల్కతుర్తి జూలై 2 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెంచికల్ పేట జిలుగుల, జగన్నాద్ పూర్, దామెర చింతల పెల్లి, ఇంద్రనగర్ గ్రామాలలో మాజి ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి సందర్శిస్తూ వాడవాడకు తిరుగుతూ పల్లి ముచ్చట్ల కార్యక్రమంలో భాగంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమస్యల వలయంలో గ్రామప్రజలు జీవిస్తున్నారని వృద్ధాప్య పించను, రేషన్ కార్డు, రాని కొంతమంది మహిళలు వీధిలైట్లు, స్ట్రీట్ రోడ్లు కావాలని అడుగుతున్న వారు కూడా ఇంకా పల్లెలో ఉండడం బాదాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రాంతాల సమస్యలను దృష్టి సారించి పరిష్కరించాలని ప్రతి గ్రామంలో ఇప్పటికీ ఇల్లు లేని జడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రతి గ్రామంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అందుకే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూ పోరాటం. నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభునయులు కర్రే లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, కామర వెంకట్, మర్రి విజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, కంచర్ల సదానందం, ఆరెపలిల్ల తిరుమల, నిమ్మల మనోహర్, పాలొన్నారు.

# ఉపాధ్యాయులు ఐదుగురు...విద్యార్థులు నిల్...

## - కిష్టంపేట జిల్లా పరిషత్ పాఠశాల దుస్థితి

చందుర్తి, ప్రభాతవార్త :







ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక్క అడ్మిషన్ కూడా రాకపోవడం శోచనీయం. గత సంవత్సరం ఇదే పాఠశాలలో 14 మంది విద్యార్థులు నమోదు కావడం జరిగింది. ఈ సంవత్సరం ఆ విద్యార్థులు కూడా ఈ పాఠశాలకు రాకుండా ఇతర పాఠశాలకు వెళ్లారు. దీంతో ఈ పాఠశాలకు కేటాయించిన ఐదుగురు ఉపాధ్యాయులు ఖాళీగానే ఉన్నారు. విలేకరుల బృందం పాఠశాలను సందర్శించగా ఉపాధ్యాయులు సెల్‌ఫోన్ చూస్తూ కాలక్షేపం చేయడం కనిపించింది. ఐదుగురు ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నప్పటికీ ఒక విద్యార్థి కూడా నమోదు కాకపోవడం విశేషం. విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలను గ్రామస్తులు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఉపాధ్యాయులకు వేలాది రూపాయలు వేతనం ఇవ్వగా అందుకు తగ్గట్టుగా పనిచేయకపోవడం ఎంత వరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండడంతో ఉపాధ్యాయులను వారంలో మూడు రోజుల పాటు ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపారు. ఈ సంవత్సరం ఈ ఉపాధ్యాయలను ఏ పాఠశాలకు కేటాయించకపోవడంతో ఇక్కడే ఉండిపోయారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి స్పందించి విద్యార్థులు లేని పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలకు బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా సనుగుల గ్రామంలో జలపతి తాండాలో ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు నమోదు కాగా ఒక విద్యార్థి మాత్రమే పాఠశాలకు వస్తున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్ శుక్రవారం లీవ్‌లో ఉండగా శ్రీలత అనే ఉపాధ్యాయురాలు విధుల్లో ఉన్నారు. అలాగే దేవుని తండా ప్రాథమిక పాఠశాలలో 17 మంది విద్యార్థులు నమోదు కాగా శుక్రవారం ఏడుగురు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ప్రధానోపాధ్యాయులు రమేష్ సెలవులో ఉండగా మరో ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చారు. మారుమూల పాఠశాలలో ఉపాధ్యాయులు వంతుల వారీగా విధులు నిర్వహిస్తున్నట్లు ఇక్కడి ప్రజలు తెలిపారు. ఇది ఏమైనా మారుమూల ప్రాంతంలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోవడంతో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అవుతుంది. ఈ విషయమైనా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం బడిబాట కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఉపాధ్యాయులను ఉంచి మిగతా వారిని ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల పనితీరు, సమయపాలనపై దృష్టిసారిస్తామన్నారు.

## జ్ఞాస సంపదను సమాజాభివృద్ధికి వినియోగించాలి

### -వోపా రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



విద్యతో సంపాదించిన జ్ఞాన సంపదను సమాజాబివృద్ధికి వినియోగించాలని విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా)రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ ద్రోణాచారి సూచించారు. మానకొండూర్ నియోజకవర్గం వోపా ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని ఎల్ఎండిలోని తాపాల నృసింహస్వామి వారి ఆలయంలో పదో తరగతిలో అత్యదిక మార్కులు అత్యదిక మార్కులు పొందిన వారికి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహంచారు.ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ నిరుపేద విశ్వ బ్రహ్మణుల కోసమే వోపా ను ఏర్పాటు చేమడం జరిగిందని తెలిపారు.వివిధ రకాల కార్యక్రమాలను చేస్తూ జిల్లాలోని నిరుపేద విశ్వ బ్రహ్మణులకు నిస్వార్థ సేవలు చేస్తున్నవారికి జాతి రుణపడి ఉంటుందని అన్నారు.విద్యతో వినయం,వినయంతో సమాజంలో గౌరవం అబిస్తుందని తెలిపారు.గ్రామాల్లో విశ్వ బ్రహ్మణులు అందరూ సంఘటితంగా ఉంటూ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేలా కృషి చేయాలని కోరారు.ముత్తోజు అవినాష్,వెల్ది అక్షయ,పెద్దపల్లి నక్షత్ర లకు మెదటి,ప్రథమ,ద్వితీయ,తృతీయ,పురస్కారాలను అందించారు.ఈ కార్యక్రమంలో వోపా జిల్లా అద్యక్షులు కట్ట విష్ణువర్దన్,ముగ్దంపూర్ కాలనీ అద్యక్షులు గద్దె సత్యనారాయణచారి, వోపా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య,మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు సుగుర్తిజగదీశ్వరాచారి,సలహాదారులు చిలుముల బాలనాగాచారి,ప్రధాన కార్యదర్శి కొండపర్తి మురళి,ఉపాద్యక్షులు పెద్దప్యాట రాజు,జిల్లావోపా సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, అనొదరాచారి,కనపర్తి సుధాకర్,రావుల సత్యనారాయణ, వంగళ చక్రపాణి,ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం గ్రామస్తులందరూ ఐక్యంగా పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలో గతంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరగగా ఇందులో భాగంగా పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు నియమ నిష్ఠలతో ఉపవాసం ఉండి ఇంటికో బోనాన్ని డప్పు చప్పుళ్లతో, బైండ్ల పూజారుల విన్యాసాలు, శివసత్తుల ఆటపాటలతో పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దప్పుల లక్ష్మి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్ ఉపసర్పంచ్ ముకుందరావు, నాయకులు ఇందూరి రాములు, ఆకుల ఎల్లయ్య, తర్రె లక్ష్మణ్, పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందని సుబ్బ తండ్రి రాములుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. రుద్రవరం గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం ఉరగొండ వెంకటేష్, పొవారి ప్రశాంత్, ఎరగొక్కుల వెంకవ్వ స్వర్గస్థులయ్యారు. దీంతో వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించి 25 కిలోల చొప్పున 75 కిలోల బియ్యం వితరణ చేశారు. సర్పంచ్ ఊరడి రాంరెడ్డి తదరపున 25 కిలోల చొప్పున 75 కిలోలు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, వార్డు సభ్యులు తునికి కనకరాజు, అగ్రహారం టెంపుల్ డైరెక్టర్ పార్వతి భూమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ వంకాయల రాజశేఖర్, తాడెం లచ్చయ్య, ఉరగొండ వేణు, ఊరడి రవి, తాడెం శ్రీనివాస్, ఎరుకలి మల్లారెడ్డి, ఉరగొండ ప్రభాకర్,పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 3వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్వర్యంలో పోచమ్మ బోనాలను నిర్వహించారు.మహిళలు పోచమ్మ తల్లికి బోనాల నిర్వహించారు.వార్డులోని ప్రజలందరు అంగరంగ వైభవంగా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖ సంతోషలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.వర్షాలు సకాలంలో పడాలని అన్నారు. మన సంస్కృతి,సంప్రదాయలను కాపాడుతూ అషాడమాసంలో నిర్వహించే బోనాల పండుగ విశిష్టత భావితరాలకు తెలిసేలా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే బోనాల పండుగ ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రాంమోహన్, గీతనగర్ అభివృద్ధి కమిటి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎనికైన నాయకులను సన్మానించిన తీగల శేఖర్ గౌడ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల ఇంచార్జి 2 సారి ఎన్నికైన అవునూరి దయాకర్ రావుని పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా తీగల శేఖర్ మాట్లాడుతూ పార్టిని బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడేపు లక్ష్మినారయణ, భాస్కర్, సత్యనారయణ, సత్యం, అయిబ్‌కాన్ జ్ఞానేశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, స్నేహారెడ్డి, కోమురమ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పట్నాల వేడుకల్లో పాల్గోన్న కవ్వంపల్లి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పట్నాల వేడుకల్లో ఇన్‌చార్జీ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గోన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల కుల దైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.5వేలు ఆర్థిక సాయం ముదిరాజ్ సంఘం నాయకులు సిల్ల రాములు,సభ్యులు,మనోహర్,,రాజమల్లు,సిల్ల కుమార్,తునికి స్వామీ,యూత్ సభ్యులు సిల్ల గంగాధర్,వినోద్,జంగపల్లి రమేష్,కాంగ్రేస్ డివజన్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు గోపు మల్లారెడ్డి,గూడ కనకయ్య,కంది శ్యామ్ సురేందర్ రెడ్డి,ముంజ శ్రీకాంత్,కొమ్మ శ్రీనివాస్,సింగం శ్రీనివాస్,బుర్ర లక్ష్మణ్,ముంజ లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

# తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కృషిచేయండి

**- దామెర సత్యం**

**వేములవాడ, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా కృషిచేయాలని దామెర సత్యం పిలుపునిచ్చారు. వేములవాడలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రాంబాబు అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిదని, ఈ నియోజకవర్గంలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామ మండల, పట్టణ కమిటీలను వెంటనే నియమించుకుని పార్టీ కార్యక్రమాలను విస్తృతపరచాలన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. దక్షిణ కాశీగా పేరొందని ఈ శైవ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు. వేములవాడ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ అభివృద్ధికి 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారే తప్ప కేటాయింపులు జరగలేదన్నారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి వెంటనే ప్రతిపాదనలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వేములవాడ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అభివృద్ధి పనులు వేగిరం కాకుంటే పక్షం రోజుల్లో టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపడతామన్నారు. ఈ సమావేశంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి జంగం అంజయ్య, ఎస్సీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం, పార్టీ రాష్ట్ర నాయకులు ముంజ ఉమేందర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్, పార్టీ నాయకులు వలీ మహమ్మద్, గిన్నె రవీందర్, ఎం.అంజయ్య, రామస్వామిగౌడ్, వెంకయ్య, రాములు, ప్రశాంత్ శ్రీనివాస్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఈ సమావేశంలో వేములవాడ పట్టణ అధ్యక్షునిగా ముప్పిడి శ్రీధర్, వేములవాడ మండల అధ్యక్షునిగా చింతలకోటి రామస్వామిగౌడ్, కోనరావుపేట మండల పార్టీ అధ్యక్షుడిగా ఎం.అంజయ్యలకు నియామక పత్రాలు అందించారు. సమావేశం అనంతరం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తొలిసారి వేములవాడకు విచ్చేసిన దామెర సత్యంకు పార్టీ నాయకులు శాలువా కప్పి సత్కరించారు.

# రుద్రంగి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న చల్మెడ లక్ష్మీనరసింహరావు

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత చల్మెడ లక్ష్మీనరసింహరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహరావును ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. దేవస్థానం చైర్మన్ కొమిరె శంకర్ దేవస్థాన సమస్యలను వారితో చర్చించారు. రుద్రంగి బిఆర్ఎస్ నాయకులతో మండల రాజకీయాల గురించి చర్చించారు. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపిటిసి మంచె లావణ్య రాజేశంను పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం లేదని ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడిశెట్టి ఆనందం, కేసిరెడ్డి నర్సారెడ్డి, ఉప్పులూటి గణేష్, మోతె నర్సయ్య, మాడిశెట్టి ప్రభాకర్, పాల నర్సయ్య, సావనపెల్లి నారాయణ, మంచె రమేష్, కాసోజి గణేష్, దాసరి గంగరాజం పాల్గొన్నారు.

# నూకలమర్రిలో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమం

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భూపాల్‌లో మేరా బూత్ సబ్సే మస్బూత్ కార్యక్రమాన్ని సుమారు 10 లక్షల బూత్ కమిటీలతో లైవ్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో బూత్ కమిటీలు పటిష్టపరచాలని గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్త వారి యొక్క బూత్ కమిటీలను పటిష్టంగా తయారవ్వాలని కోరుతూ మొన్నటికి మొన్న ఇంటింటి ప్రచారం మరియు కరపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారి సమస్యలపై పోరాడాలని ప్రతిఒక్క కార్యకర్త వారి బూతు స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరేయబోతుందన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలందరూ కూడా మార్పు దిశగా ప్రయాణిస్తున్నారని, బిజెపి వైపే వారి ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త మోడీ ఆశయాలతో మన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూచనలతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపిపి బండ మల్లేశం, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, ఉప్పుల గౌతం, శక్తి కేంద్రం ఇంచార్జి సామోజి గౌతం, బీజేవైఎం మండల అధ్యక్షులు జంగం వంశీ, నాయకులు పర్శరాం, మధు, పరమేష్, మల్లికార్జున్, వెంకటేష్, అనిల్, నూకలమర్రి బిజెపి గ్రామ కమిటీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనమెత్తి శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనం నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమృద్ధిగా పడాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పవన్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, రేనికింది అశోక్, అయిత వెంకటేశ్వర్లు, గుండా అశోక్, మంచల రాజశేఖర్, మోటూరి శ్రీనివాస్, గందె నాగరాజు, గట్టు నగేష్, ఎర్ర మణికంఠ, ఎర్ర అభిషేక్, దిడిగ రమణ, సంతోష్, జిల్లా వేణు, గజవాడ నాగరాజు, మహిళలు తాటికొండ వాణి, ఎర్ర మంజుల, మంచాల సౌజన్య, బొడ్ల స్వప్న, జిల్లా హాసిని, శ్వేత, చిట్టిమల్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో షూటింగ్ ప్రారంభం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలోని మహంకాళి ఆలయం ముందు పట్టణ ఎస్ఐ వెంకటరాజం ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా కోటి అమూల్య యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సాంగ్ షూటింగ్‌ను ప్రారంభించారు. నటీనటులుగా అమూల్య, స్రవంతి, డైరెక్టర్లుగా మారం ప్రవీణ్ కుమార్, కొరియోగ్రాఫర్‌గా గంగా శ్రీకాంత్‌లు సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. 2

# అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు పట్టాలు ఇవ్వాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**



అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని బిజెపి నాయకులు భూక్య తిరుపతి నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పోడు భూముల పట్టాలు అస్పష్టంగా ఉన్నాయని అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోడు భూముల పట్టాలు అందుతున్నాయని అన్నారు. కొంతమంది గిరిజన నాయకులు మండల సర్వేయర్, అటవీ శాఖ అధికారులను మచ్చిక చేసుకొని పట్టాలు పొందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ప్రతి గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

# మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆవునూరి ప్రశాంత్ నీలిమ దంపతుల 4నెలల పసిబాబు గుండెకు, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడు తుండగా స్పందించిన మన చారిట బుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఆపరేషన్ నిమిత్తం మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించి బాబు త్వరగా కోలుకోవలని కోరుకున్నాఉరు. ప్రస్తుతం బాలుడు హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తమ ట్రస్టు సాయం అందించడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోటూరి మధు, కొమ్మ నటరాజు, చేపూరి రమేష్, గజ్జెల రాజశేఖర్, విశ్వనాథుల శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు, లాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగకు హాజరైన ఏనుగు మనోహర్‌రెడ్డి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ బోనాల పండుగకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. వారివెంట కౌన్సిలర ఉల జడల లక్ష్మి శ్రీనివాస్, నీలం కళ్యాణి శేఖర్, పల్లపు లక్ష్మణ్, జడల చిన్న శ్రీనివాస్, వాసాల శ్రీనివాస్, చిలివేరి సత్తయ్య, కూరగాయల మల్లేశం, చిలివేరి అనిల్, శేఖర్, మల్లేశం, రాజు, మధు, కట్ట శ్రీనివాస్, శ్రీహరి తదితరులు ఉన్నారు

# నేడే గురుపౌర్ణమి మహోత్సవం

**వేములవాడ, ప్రభాతవార్త :**

గురుపౌర్ణమి సందర్భంగా వేములవాడ తిప్పాపూర్ షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 5.30ని.లకు సాయిబాబాకు క్షీరాభిషేకం, పుష్పార్చన, ఉదయం 10 నుండి భక్తి సంగీత విభావరి, అన్నప్రసాద వితరణ, మధ్యాహ్నం హారతి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని షిరిడీ సాయిబాబా సేవా సమితి సభ్యులు కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# లయన్స్‌క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 2 - ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీనలంద జూనియర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా కొలుస్తారని, అలాంటి దేవుళ్లను మనం ఎంతగానో గౌరవించుకోవాలని అన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్లను లయన్స్ క్లబ్ సంస్థలు ప్రత్యేక వేడుకగా నిర్వహిస్తూ డాక్టర్లను సత్కరించడం గొప్పగా ఆనందించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా విజృంభించిన కాలంలో డాక్టర్లను తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తాము చనిపోతూ ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. అలాంటి డాక్టర్లను ఎప్పటికీ మనం గౌరవిస్తూ అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో




మొరిశెట్టి మోహన్‌రావు, వివేకవర్ధని విద్యాసంస్థల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి, డాక్టర్లు నాగరాజు, బాబురావు, అయ్యప్ప రాజశేఖర్, పుష్పలత, షేక్ దస్తగిరి, పల్లపోతు శ్రీనివాస్, కూరా శ్రీధర్, కొయ్యడ నగేష్, మన్నెం జవహర్‌రెడ్డి, లగడపాటి రమేష్‌చంద్, చెరుకు శ్రీనివాస్, బీఆర్ఎస్ నుంచి మూడ్ జయరాం నాయక్, అశోక్ చౌహాన్‌లు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు

చిట్యాల, జూలై 2, ప్రభాతవార్త



మండలంలోని జూకల్ గ్రామంలో వెలసిన పర్వతాల మల్లిఖార్జున స్వామికి వరద పాశ మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తి పరవశంతో పునీతులయ్యారు. సర్పంచ్ పుట్టపాక మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన మహోత్సవ కార్యక్రమానికి గొల్ల కురుమలు, ఒగ్గు కళాకారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రా ప్రజలు సుభిక్షంగా, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ప్రకటించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటీసీ జంబుల తిరుపతి, ఉపసర్పంచ్ చాడ ఆనంద్‌రెడ్డి, గ్రామ పాలక మండలి సభ్యులు, ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగర్జన సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

చిట్యాల, జూలై 2, ప్రభాతవార్త



ఖమ్మం జిల్లాలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ తెలంగాణ జనగర్జన సభకు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఓబిసి మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహన శ్రేణిని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. ప్రస్తుతం ప్రజల దృష్టి కాంగ్రెస్ వైపు ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి బంగపాటు తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నాయకులు చిలుముల రాజమౌళి, క్యాతం మార్కండేయ, బైరం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

-చిట్యాల

ఎంపిడిఓ రామయ్య



చిట్యాల, జూలై 2, ప్రభాతవార్త
రేపు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించ చడం జరుగుతుందని చిట్యాల ఎంపిడిఓ రామయ్య ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపిడిఓ రామయ్య కోరారు.

## జనగర్జన సభకు తరలిన ఒడ్డుగూడెం ప్రజలు

ఇల్లెందు రూరల్, జూలై 2 - ప్రభాతవార్త:



మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీలో జై కాంగ్రెస్ నినాదంతో ఖమ్మం జన గర్జన బహిరంగ సభకు సర్పంచ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. నెహ్రూ నగర్, ఒడ్డుగూడెం, చెన్నంగుల గడ్డ పలు గ్రామాల నుంచి భారీగా కాంగ్రెస్ బహిరంగ సభను బయల్దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాలోత్ ధనసింగ్, ధనసరి సమ్మయ్య, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి: సాబీర్‌పాషా

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త:




గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఈ నెల 6వ తేదీన జరగనుందని, జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. కేసీఆర్ బడుగు జీవులపై వివక్ష విడనాడాలని ఏఐటీయూసీ కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. శేషగిరి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు అమర్ అధ్యక్షతన సమావేశ మందిరంలో వారు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రం చేస్తూ రెక్కలు ముక్కలు చేస్తూ ఆశిద్దన్ని సైతం అన్నం తినే చేత్తో ఎత్తి పరివేస్తున్న కార్మికుల కనీస వేతన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 26 వేలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయడం దురదృష్టకరం అన్నారు. వాసిరెడ్డి మురళి, యూసుఫ్, సురేష్, కిషోర్, మంజుల, సారయ్య, సున్నం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆషాడశుద్ధ పూర్ణిమ

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త:
ఆషాడ శుద్ధ పూర్ణిమ - గురు పూర్ణిమ సందర్భంగా సోమవారం సాయంత్రం 6.30 గంటలకు విశ్వహిందూ పరిషత్ కొత్తగూడెం శాఖ వారి ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించబడుతుందని అధ్యక్షుడు వందనపు శ్రీధర్ తెలిపారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ మంటపం, మేదరబస్తీలో ఈ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:
సోమవారం ఐడీవోసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేయాలని చెప్పారు. ఉదయం10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు బీఎస్పీకే ఉంది

- గూడెంలో బీఎస్పీ గెలుపు ఖాయం
- బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 2 - ప్రభాతవార్త:



తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగూడెం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మున్సిపాలిటీలో పరిధిలోని ఒకటో వార్డు బూడిదగడ్డలో ఆదివారం ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యే వనమా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ప్రతిపక్ష పార్టీలు సైతం ఏ రోజు రోడ్డెక్కి నిరసనలు చేసినా పాపాన పోలేదని అన్నారు. మున్సిపల్ చట్టాలకు వ్యతిరేకంగా చైర్‌పర్సన్ వాహనానికి అద్దె చెల్లిస్తున్నారని, ఇది సరైంది కాదని అద్దె చెల్లింపుపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గంధం మల్లికార్జున్, శనిగరపు నిరంజన్ కుమార్, శరత్, జర్పుల కల్యాణ్, గుగులోత్ కల్యాణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకంలో జిల్లా సమగ్ర స్వరూప గ్రంథావిష్కరణ

**మహబూబాబాద్ జులై 2 ప్రభాతవార్త:**

తెలంగాణ 33జిల్లాలచరిత్ర సంస్కృతి ,భాషా సాహిత్యాలు ,పురావస్తుకటట్డఆలు ,జిల్లా ప్రముఖులు తదితర రంగాలకు సంబందించి తెలంగాణ సారస్వత పరిషత్తు వెలువరుస్తున్న గ్రంథాల పరంపరలో రూపొందించిన మహబూబాబాద్ జిల్లా సమగ్ర స్వరూపగ్రంథావిష్కరణ అదివారం నూతన కలెక్టర్ కార్యాలయ సముదాయంలో జరిగింది ఈ గ్రంథాన్ని ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవిందర్‌రావు,జిల్లాకలెక్టర్ శశాంకలు అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అస్థిత్వం ,చరిత్ర, సంస్కృతి ,సాహిత్యవైభవాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ముఖ్యంగా ఈతరానికి తెలిచచెయ్యాల్సిన అవశ్యకత ఉందని ,తల్లితండ్రులు తమ పిల్లలకు వివిధ అంశాలపైన పుస్తక పఠనం అలవాటు చెయ్యాలని ,మన దైన సాహిత్యం ,సమాజం నైతికవిలువలు ,మానవ సంబందాలు బాల్యంలోనే అవగహన కలిగించాలని సూచించారు.మహబూబాబాద్ జిల్లా ప్రాచీన ,అదునిక సాంస్కృతిక చారిత్రక



మద్దినేని గుట్టయ్యను సన్మానిస్తున్న కలెక్టర్ తదితరులు

వారసత్వసంపదను 56 వ్యాసాల రూపంలో నిక్షిప్తంగా చేసిన తెలంగాణ సారస్వత పరిషత్తు వారి కృషికి అభినంద నీయమని తెలిపారు.ప్రతి పాఠశాలలో ,కళాశాలలో విద్యార్థులకు ఈ గ్రంథాలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం తరుపున కొనుగోలు చేసి అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.శాసన మండలి సభ్యులు రవిందర్‌రావు మాట్లాడుతూ మహబూబాబాద్‌కు తెలంగాణాలో విశిష్టమైన స్థానం ఉందని ,ఈ ప్రాంత ప్రత్యేకతను నిలబెట్టుకునేందుకు ముఖ్యంత్రి స్థాయిలో ప్రయత్నించి జిల్లాను సాదించుకున్నామని తెలిపారు.మనుషుల మద్య సంబందాలు క్షీణించి పోవడం సమాజానికి మంచి పరిణామం కాదని ,మనుషుల మద్య ప్రేమ,అభిమానం,సత్స సంబందాలు ఉన్నప్పుడే అత్మహత్యలు ,పరస్పర కలహాలు నివారించడం సాద్యమని అన్నారు.గతంలో మానవసందాలు ఎలా ఉండేవో అనే విషయాలను కూడా వివరించారు.తెలంగాణ సారస్వతపరిషత్తుప్రదాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య అద్యక్షోసన్యాసం చేస్తూ పది జిల్లాల తెలంగాణను 33జిల్లాలుగా విభజించిన ముఖ్యంమంత్రి చంద్రశేఖర్‌రావు స్పూర్తితో సురవరం ప్రతాపరెడ్డి రచించిన అంధ్రుల సాంఘీక చరిత్ర ప్రేరణతో తాము జిల్లా సమగ్ర స్వరూప గ్రంథాలను తీసుకొస్తున్నామని ,ఇప్పట్టివరకు12జిల్లాల గ్రంథాలు పూర్తి య్యాయని వివరించారు. ఇంకా ఈ సభలో జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు, సహకారశాఖ అధికారి సయ్యద్ ఖుర్షీద్, కోర్‌కమి కన్వీనర్ డాక్టర్ మద్దెర్ల రమేష్,సభ్యులు గుండెలరాజు,ఈ సందర్బంగా పుస్తంకలో వాస్యాలు రాసిన 41 మందిని ఘనంగా సన్మానించారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం

**కోదాడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ సర్కారు చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటగున్నారని, కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర ్భంగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్ట ీలో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. బిఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దామం, డంపింగ్ యార్డు, రైతు వేదికలను



నిర్మిస్తుందన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు అందించడంతో పాటు దశాబ్దాల భూవివాదాలకు తెరదించి భూ యజమానులకు హక్కులు కలి ్పంచే లక్ష్యంతో ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను రూపొందించిందన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్ధిక భరోసానిస్తుందన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, మండల శాఖ అధ్యక్షుడు సలీం, అధ్యక్షురాలు గీత, నాయకులు శేషు, ఖాజా, సురేష్, గాంధీ, బుచ్చయ్య, భిక్షం, అంబేద్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత

**కోదాడ రూరల్, జూలై 2 ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక జీవితంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని నల్లబండగూడెంలో శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా లక్ష్మీ గణపతి, చండీ హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వకాలం నుండి కూడా ప్రజలు సుభిక్షంగా ఉండాలని యజ్ఞాలు, హోమాలు ఆచరించడం తెలంగాణ ప్రజల సంస్కృతిగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లోక కల్యాణం కోసం అనేక సార్లు యజ్ఞాలు, యాగాలు చేశారన్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పాడి పంటలు కలగాలని శ్రీ షిర్డి సాయిబాబాను వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య సోదర స్నేహపూర్వక సంబంధాలు



పెంపొందుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాన తరువాత సర్వమతాల ధర్మరక్షణకు పూర్తి సహాయ సహకాలు అందిస్తున్నారన్నారు. దేవాలయాలు ప్రజల సంస్కృతిక జీవన నాడులు అన్నారు. ఆలయాల్లో జరిగే వేడుకలతో ప్రజలు ఆనందోత్సా హాలతో పాటు భక్తి మార్గాలు పెరుగుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారాలు అన్ని వేళలా ఉంటాయన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంతో యాగాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను ఘణంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితారెడ్డి, జడ్పీటీసి కృష్ణకుమారి శేషు, సొసైటీ చైర్మన్ రమేష్, ఎంపిటిసి క్రాంతికుమార్, ఆలయ చైర్మన్ నలపాటి నర్సి ంహారావు, మాజీ సర్పంచ్ రంగారావు, కోటేశ్వరరావు, గోపి, శ్రీను, పూర్ణచందర్‌రావు, ఆదినారాయణ, ముంద్రా నర్సి ంహారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ఖమ్మం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



**మహబూబాబాద్,జూలై 2,ప్రభాతవార్త**

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చెరుతున్న సందర్భంగా రాహుల్‌గాంధీవస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన జనగర్జన సభకు మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డిభరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు భూక్య మురళినాయక్‌ల ఆధ్వర్యంలో జిల్లానుండి భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి 250వాహనాలలో వెళ్లగా, జిల్లాకేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఖమ్మం తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో డిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొతురాజు, కౌన్సిలర్లు కొడి శ్రీను, భూక్య సునితరవి, తాళ్లపల్లి జగన్, మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎస్టిసెల్ అధ్యక్షుడు ప్రసాద్, కెకెసి జిల్లాఅధ్యక్షుడు దిలీప్, మాజీ కౌన్సిలర్ చెలమల్ల నారాయణ, నీరుటి సురేష్, గందసిరి శ్రావణ్, కమలెందర్,చిట్టెం వెంకన్న, రంగయ్య, కాసం లక్ష్మారెడ్డి, బాలాజీ, సాయితేజ, భాస్కర్, మధు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫిచేయాలి

**మరిపెడ, జూలై 2, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలముందు ఇచ్చిన హామీల మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫి చేయాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. రూ.25వేల వరకు రుణమాఫి చేసి చెతులు దులుపుకున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించినప్పుడే రైతు ఆర్థికంగా స్థిరపడుతారన్నారు. కేసీఆర్ రైతుల పక్షపాతిఅయితే 2లక్షల రుణమాఫిచేసి రైతులకు గిట్టుబాటుధర కల్పించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట వెంకన్న, శ్రీను, ఎల్లమ్మ,భద్రయ్య, ఐలయ్య, రాములు తదితరులు ఉన్నారు.

## యుద్ధ వీరుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం విస్మరించదు

**కోదాడ టౌన్, జూలై 2 ప్రభాతవార్త**



భారత్ – పాక్ మధ్య జరిగిన కార్గిల్ యుద్ధంలో అమరుడైన లాన్స్ నాయక్ పి. గోపయ్యచారి త్యాగం చిరస్మరణీయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ సమీపంలో జాతీయ రహదారిపై ఇండియన్ వెటరన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్గిల్ యుద్ధ వీరుడు లాన్స్‌నాయక్ గోపయ్య చారి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత్రువులు దేశ సరిహద్దులు దాటి రాకుండా సరిహద్దుల్లో నిలబడి పహారా కాసి దేశ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. కుటుంబాలను వదిలి జీవితాలను త్యాగం చేసి ప్రజలకు రక్షణ కల్పిస్తున్న సైనికులు నిజమైన దేవుళ్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైనికుల త్యాగాలను విస్మరించదన్నారు. దేశం కోసం ప్రాణం త్యాగాలు చేసిన సైనికుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రాణత్యాగంతో గోపయ్యచారి రాష్ట్ర పేరు ప్రఖ్యాతలను ప్రపంచ వ్యాప్తంగా చాటారని కొనియాడారు. గోపయ్య చారి ఆశయాలను సాధించాలన్నారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వెటరన్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపయ్య చారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జనగర్జనకు కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

నెల్లికుదురు, జూలై 2, ప్రభాతవార్త









కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో తలపెట్టిన జనగర్జన సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి అగ్రశ్రేణి నాయకులు, నాయకులు, కార్యకర్తలు పలువురు ఉత్సహంగా కదంతొక్కుతూ నెల్లికుదురు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా నుండి వేర్వేరు వాహనాల్లోను, అదే విదంగా మండలంలోని మండలం నలుమూలల నుండి వేలాధిమంది తరలివేళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎదెల్ల యాదవరెడ్డి, ఇట్టి దేవేందర్‌రెడ్డి, కుమ్మరికుంట్ల మౌనేందర్, తూళ్ళ ప్రణయ్, గొల్లపెల్లి ప్రభాకర్, సలుగు పూర్ణచందర్, వరిపెల్లి పూర్ణచందర్, ఎడ్ల ఆగారెడ్డి, ఆకుల నాగయ్య, కోల యాకయ్య, శేరు వెంకటమల్లు, పయ్యావుల బిక్షం, గుగులోతు బాలాజీ నాయక్, మల్లయ్య, డొనికెన బిక్షపతి, ఎల్లారెడ్డి, గుగులోతు బాస్కర్, కిషన్‌నాయక్ లతోపాటు పలువురు ఉన్నారు.

### నర్సింహులపేటలో....

నర్సింహులపేట : రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. ఖమ్మం సభలో నిర్వహించే బహిరంగ సభకు తరలే కాంగ్రేస్ శ్రేణుల వాహానాలను జెండా ఊపిప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలతో విసుకుచెందిన ప్రజలు కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి సిద్దం అయ్యారన్నారు. ఖమ్మం సభకు తరలివెళ్ళకుండా బిఆర్ఎస్ నాయకులు ఎన్నికుట్రలు పన్నినా

శ్రీశైలం, జాగిరి యాకసాయిలు, వాటన్నింటిని అధిగమించి ఖమ్మం సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాజశేఖర్, పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, జిల్లా నాయకులు రజినికాంత్ రెడ్డి, వెన్నం రవీందర్‌రెడ్డి, చిర్ర సతీష్‌గౌడ్, దస్రు నాయక్, కడుదుల రామకృష్ణ, వెంకన్నగౌడ్, మల్లయ్య, రామకృష్ణ, ఎరనాగి రమేష్, అలవాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజేందర్‌ల తోపాటు పలువురు పాల్గొన్నారు.

### తొర్రూరులో....

తొర్రూరు : ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే రాహుల్‌గాంధీ సభకు మండలం నుండి భారీగా నాయకులుతరలివెళ్లగా నాయకురాలు ఝాన్సి రెడ్డి జెండాఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రజలు మార్పుకోరుకుంటున్నారని కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తనుకాపాడుకుంటామని హామి ఇచ్చారు. సభకు వెళ్లినవారిలో మాజి టిపిసిసి ముత్తిరెడ్డి మేశ్వర్‌రావు, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాంరెడ్డి, సుధాకర్, రాజశేఖర్, రాము, రోజు, ప్రభుదాస్, బాపురెడ్డి, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, కుమార్, అచ్చిరెడ్డి, సుదర్శన్, రాజేష్‌నాయక్, దికొండ శ్రీనివాస్, రవి, దేవెందర్, సోమయ్య, బిక్షంగౌడ్, శ్రావణ్, రాజు, దేవెందర్ రాజు, సునిత, రాజేష్‌యాదవ్, కృష్ణ, అబిరామ్ తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## పేదలకు వరం సిఎం సహాయనిధి

సంగెం, జూన్ 2, ప్రభాతవార్త



నిరుపేద కుటుంబాలకు సిఎం సహాయనిధి అపన్నహస్తంగా మారిందని పర్కాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కితాబిచ్చారు. ఆదివారం నియోజకవర్గంలోని సంగెం, గీసుకొండ, ఖిలా వరంగల్‌కు మండలాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు వైద్య సహాయం కోసం 25మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి నుండి రూ.11లక్షల 16వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ....ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నాక పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార వైద్య సహాయం అందించి ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక నిదులను కేటాయిస్తూ వారి జీవన మనుగడకోసం పెద్దపీఠ వేశరన్నారు. నియోజకర్గ వ్యాప్తంగా సిఎం సహాయనిధి ద్వార వేలాధి పేద, మద్య తరగతి కుటుంబాలను ఆదుకున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల జడ్పిటీసి గూడ సుదర్శన్ రెడ్డి, గీసుకొండ జడ్పిటీసి పోలీస్ ధర్మరావు, ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మెన్ చింత సదానందం, సంగెం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పసునూటి సారంగపాణి, మాజీ ఎంపిపిలు చొల్లేటి వీరాచారి, కె సదానందం, మండల బిఆర్ఎస్ నాయకులు బి రమేష్, బుట్టి కుమారస్వామి, గీసుకొండ మండల నాయకులు రడము భారతి, అయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత చల్మెడ లక్ష్మీనరసింహారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహారావును ఘనంగా సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. దేవస్థానం చైర్మన్ కొమిరె శంకర్ దేవస్థాన సమస్యలను వారితో చర్చించారు. రుద్రంగి బిఆర్ఎస్ నాయకులతో మండల రాజకీయాల గురించి చర్చించారు. రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపిటిసి మంచె లావణ్య రాజేశంను పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం లేదని ప్రజల ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడిశెట్టి ఆనందం, కేసిరెడ్డి నర్సా రెడ్డి, ఉప్పులూటి గణేష్, మోతె నర్సయ్య, మాడిశెట్టి ప్రభాకర్, పాల నర్సయ్య, సావనపెల్లి నారాయణ, మంచె రమేష్, కాసోజి గణేష్, దాసరి గంగరాజం పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనమెత్తి శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయం నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనం నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమృద్ధిగా పడాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పవన్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, రేనికింది అశోక్, అయిత వెంకటేశ్వర్లు, గుండా అశోక్, మంచల రాజశేఖర్, మోటూరి శ్రీనివాస్, గందె నాగరాజు, గట్టు నగేష్, ఎర్ర మణికంఠ, ఎర్ర అభిషేక్, దిడిగ రమణ, సంతోష్, జిల్లా వేణు, గజవాడ నాగరాజు, మహిళలు తాటికొండ వాణి, ఎర్ర మంజుల, మంచాల సౌజన్య, బొడ్ల స్వప్న, జిల్లా హాసిని, శ్వేత, చిట్టిమల్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎనికైన నాయకులను సన్మానించిన తీగల శేఖర్ గౌడ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల ఇంచార్జి 2 సారి ఎన్నికైన అవునూరి దయాకర్ రావుని పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్ గౌడ్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తీగల శేఖర్ మాట్లాడుతూ పార్టిని బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడేపు లక్ష్మీనారయణ, భాస్కర్, సత్యనారయణ, సత్యం, అయిబ్‌కాన్ జ్ఞానేశ్వర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, స్నేహారెడ్డి, కోమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆవునూరి ప్రశాంత్ నీలిమ దంపతుల 4నెలల పసిబాబు గుండెకు, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడు తుండగా స్పందించిన మన చారిట బుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ప్రస్తుతం చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని ఆపరేషన్ నిమిత్తం మన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించి బాబు త్వరగా కోలుకోవలని కోరుకున్నాఉరు. ప్రస్తుతం బాలుడు హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపదలో ఉన్నవారికి ఎల్లప్పుడూ తమ ట్రస్టు సాయం అందించడంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోటూరి మధు, కొమ్మ నటరాజు, చేపూరి రమేష్, గజ్జెల రాజశేఖర్, విశ్వనాథుల శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు, లాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల కోసం ఎంసిపిఐయు నిరసన



**కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త**

కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు పట్టణాలకు ఆర్టీసి బస్సులు నడపాలని అధికారులను కోరినప్పటికీ వారు పట్టించుకోని తీరును నిరసిస్తూ ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రంలో కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం నుండి గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బసు ్సలు నడపాలని విజ్ఞప్తులు, ఆందోళనలు చేపట్టినా ఆర్టీసి వారికి చీమ కుట్టినట్టు కూడా లేదని అన్నారు. అతి పెద్ద వ్యవసాయమార్కెట్‌కు కేంద్రంగా ఉన్న కేసముద్రం పట్టణానికి గూడూరు, తొర్రూరు ప్రాంతాల నుండి ప్రజలు నిత్యం వస్తుంటారని, ప్రయాణ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బస్సులు నడిచేందుకు అనుకూలంగా ఈ రెండు ప్రాంతాలకు రోడ్లు ఉన్నప్పటికీ పట్టించుకోక ౯పోవడం దురదృష్టకరమన్నారు. గూడూరు, తొర్రూరు ప్రాంతాలకు బస్సులు నడిపే వరకు తమ పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు సాయితేజ్, పానుగంటి సందీప్ పాల్గొన్నారు.

## జనగర్జన సభకు తరలిన శ్రేణులు



**వెంకటాపురం(నూగూరు), జూలై 02, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభను విజయవంతం చేసేందుకుగాను స్దానిక కాంగ్రెస్ నాయకులతో పాటు ఇదే సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణరావులు కాంగ్రెస్‌లో చేరుతుండడంతో ఇక్కడి వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన పొంగులేటి, తెల్లం వెంకట్రావు అభిమానులు స్వంత వాహనాలు ఏర్పాటు చేసుకోని సభకు బయలుదేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్దికోసం మానాయకుడు పొంగులేటి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకోవడంతో అయనవెంటే తాము అందరం ఉన్నాం అని మద్దతు తెలయపరచడం, భవిష్యత్‌లో అయన కోసం ఈప్రాంతంలో పనిచేయడంతోపాటు ఖమ్మంలో జరిగే సభను విజవంతం చేయడానికి తాము అందరం వెళ్ళడం జరుగుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో చింతల శ్రీను, పుల్లగోమ్మి జగన్‌మెహన్‌రావు, పిట్టా సాయిబాబ, రాంబాబు, చంటి తదితరులు పాల్గోన్నారు.

## ఖమ్మం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పాలకుర్తి, జూలై 2 ప్రభాతవార్త :**

ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభకు మండలంలోని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఆదివారం మండలకేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతీ కార్యకర్త సైనికుని వలె పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సభకు తరలిన వారిలో జలగం కుమార్, గిరగాని హేమలత, బక్కపుల్లయ్య, జలగం నాగభూషణం, బొమ్మగాని భాస్కర్, గాదెపాక భాస్కర్, హరీష్, మహేందర్, కడుదూరి ప్రభాకర్, కత్తుల రాజు, చంద్రయ్య, ఎల్లయ్య, బైరు భార్గవ్, ఎల్లయ్య, సోమేశ్వర్, యాకయ్య ఉన్నారు.

## హక్కుపత్రాల పంపిణి హర్షణీయం

**గంగారం, జూలై 2, ప్రభాతవార్త**

పోడురైతులకు హక్కు పత్రాలు పంపిణి చేసి సిఎం కెసిఆర్ తన మాటను నిలబెట్టుకోవడం హర్షణీయమని, పోడురైతులందరు ఆయనకు రుణపడి ఉంటారని బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య అన్నారు. హక్కు పత్రాలు ఇవ్వడమే కాకుండా పోడు భూమలును కాపాడుకునేందుకు పోరాటాలు చేసిన రైతులపై ఉన్న కేసులన్నీ ఎత్తివేస్తామని ప్రకటించడం, హక్కు పత్రాలు పంపిణి చేసిన వెంటనే వారికి రైతుబంధు అమలు చేసేందుకు వడివడిగా చర్యలు తీసుకోవడం గొప్ప విశయమన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పార్టీ మండల సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య, చెనూ ్నరి వెంకన్న, జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలకృష్ణ, కొమట్లగూడెం సరపంచ్ గొగ్గల సుగుణలక్ష్మయ్య, యూత్ కార్యదర్శి దురగ ం సాంబయ్య, సోషల్‌మీడియా ప్రతినిధి జనగం రవి ఉన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

**గంగారం, జూలై 2, ప్రభాతవార్త**

గంగారం ఎంపిటిసి సభ్యురాలు పూనెం భద్రమ్మ కుమారుడు పూనెం కోటేశ్వర్‌రావు (30) అనారోగ్యంతో భాధ పడుతూ ఆదివారం మృతి చెందాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న కోటేశ్వర్‌రావు వరంగల్ ఎంజిఎంలో చికిత్స పొందుతున్న క్రమంలో ఆదివారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

## ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశం

**చిల్పూర్, జూలై 2 ప్రభాతవార్త :**

మండలంలోని కొండాపూర్ గ్రామ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నీల రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదరాజ్ జాతి సమగ్రాభివృద్ధికి మనమంతా ఐక్యతతో పనిచేయాలని, మన ఐకమత్యమే మనకు మహాబలం అని తద్వారా వచ్చే ఎన్నికల్లో గానీ ఇతరత్రా గానీ రాజ్యాధికారం సంపాదించవచ్చునని అన్నారు. అనంతరం ప్రమాదవశ్యాత్తు బండమీదినుంచి కిందపడి గాయాలతో ఉన్న ఇట్టబోయిన శ్రీనివాస్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యూత్ కార్యదర్శి గోరంట్ల యాదగిరి, మండల నాయకులు శ్రీనివాస్, యాకరాజ్, కొండాపూర్ ఉపసర్పంచ్ సంపత్, గ్రామ నాయకులు పులికాషీ రాజయ్య, నరేష్, రవి, రాకేష్ పాల్గొన్నారు.






## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి




**కేసముద్రం, జూలై 2, ప్రభాతవార్త**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎంఎస్‌పి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ డిమాండ్ చేసారు. కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా అంబేడ్కర్ సెంటర్ వద్ద ఆయన మాట్లాడారు. పార్లీమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టడమే కాకుండా దానిని పాస్ చేసి వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని, మాదిగల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో బిజెపి మాదిగల కోపాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. బిజెపి నాయకులు మాదిగ గూడాలకు రాకుండా అడ్డుకుంటామన్నారు. ఎన్నికల లోపు వర్గీకరణ పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మారీ ్పఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్‌కుమార్, విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు చిలగోల వెంకన్న, మైదం రవి, సంగపు శ్రీను, బాదావత్ గోపి, కటుకూరి ప్రేమ్‌కుమార్, బిర్రు యుగేంధర్ పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం, మహిళా దుర్మరణం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



సపర తాడ్వాయి 163వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి మేడారం దర్శనానికి కారులో వస్తున్న క్రమంలో ఉదయం నాలుగు గంటల 20 నిమిషాలకు పస్రా దాటిన తర్వాత తాడ్వాయి 163వ జాతీయ రహదారిపై మొండాలతోగు, లవ్వాల స్టేజి మధ్యలో వేగంగా వెళుతున్న కారు ఎదురుంగ వస్తున్న వాహానాన్ని తప్పించబోయి చెట్టుకు ఢీకొట్టింది. అందులో ప్రయాణిస్తున్న బాలమణి(60) అనే మహిళకు తలకు తీవ్రమైన గాయాలై రక్తస్రావం జరిగింది. అకస్మాత్తుగా కారులో మంటలు లేచాయి. 108కు ఫోన్ చేయగా తాడ్వాయి అంబులెన్స్ ఈఎంటి విజేందర్, పైలట్ సతీష్ హుటాహుటిన చేరుకొని సిపిఆర్ చేసి ములుగు ఏరియా హస్పిటల్‌కు తరలించారు. వైద్యం పొందుతూ మహిళా మృతి చెందింది. డ్రైవర్‌తో సహా మిగతా ఐదుగురు స్వల్ప గాయాలయ్యాయి. ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఖమ్మం జనగర్జన సభకు తరలి వెళ్లిన గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



ఖమ్మంలో కాంగ్రెస్ తెలంగాణ జన గర్జన సభకు భారీగా మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా బయలు దేరారు. మొదట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ పార్టీ జెండా ఊపి, ఆవిష్కరించి బయలుదేరారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జన గర్జన సభకు ముఖ్యఅతిధిగా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరు కానున్నారని తెలిపారు. ఆయన సమక్షంలో పొంగులేటితో పాటు పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలోకి చేరనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి సుధాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పిండెం శ్రీకాంత్, కిసాన్ సెల్, జిల్లా ప్రధాన కార్య దర్శి జంపాల ప్రబాకర్, మాజీ మండల అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఏడుకొండలు, గ్రామకిమటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనుల ఆరాధ్య దైవం



## మంత్రి సత్యవతి రాథోడ్

**నర్సంపేట, జులై 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పోడు భూముల, గిరిజన రైతులకు పట్టాలు అందించి వారి పాలిట ఆరాధ్య దైవంగా నేడు ముఖ్యమంత్రి కేసిఆర్ నిలిచాడని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం పోడు రైతులకు పట్టాల పంపిణి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 406369 ఎకరాల పోడు భూములకి సంబంధించి 151730 మంది లబ్ధిదారులకు ఒకేసారి పట్టాలు ఇవ్వడమనేది దేశ చరిత్రలో మొదటిసారన్నారు. పోడు చట్టం అమలులో వచ్చినప్పటి నుండి ఉమ్మడి రాష్ట్రంలో 2016 వరకు మూడు లక్షల 8వేల ఎకరాలకు మాత్రమే పోడు పట్టాలు పంపిణి చేసింది. కానీ నేడు ఒకేసారి 4లక్షల 6వేల పైచిలుకు పట్టాలు ఇవ్వడంతో పాటు 412 కోట్ల రూపాయలను రైతుబంధు కింద ఇవ్వడం గొప్ప విషయమన్నారు. కేసిఆర్ గిరిజనుల ఆత్మబంధువు, గిరిజనుల పక్షపాతి అన్నారు. వందేళ్లలో జరగాల్సిన అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాలలోపే చేసి చేపట్టారు. మనం అనుకున్న రిజర్వేషన్, పోడు పట్టాల పంపిణి, తండాలకు గ్రామ పంచాయతీలుగా మార్చడం, మన బిడ్డల కోసం గురకులాలు ఇలా గిరిజనుల సంక్షేమం మన స్వరాష్ట్రం సిద్ధంచాకనే జరిగాయన్నారు. గిరిజనుల కోరికలన్నీ మన ముఖ్యమంత్రి తీర్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచారన్నారు. పోడు కమిటీకి చైర్మన్గా ఉండి గిరిజనులకి పట్టాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నర్సంపేట నియోజకవర్గఆనికి ఇప్పటి వరకు 75 కోట్ల సీసీ రోడ్డులను మంజూరు చేశారన్నారు. 3146 తండాలకు గ్రామపంచాయతీలుగా మార్చి అన్నింటికి పరిపాలన భవనాల నిర్మాణాల కోసం 600 కోట్ల రూపాయలను కేటాయించి గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతు బంధు, గిరివికాసం, వ్యవసాయ భూముల కోసం 3 ఫేస్ కరెంట్ ఇస్తామని చెప్పిన మహానుభావుడు మన ముఖ్యమంత్రి అన్నారు. కళ్యాణలక్ష్మి, కేసిఆర్కిట్, ఆసరా పెన్షన్, ఇలా... అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి మొదలుకొని వృద్ధుల సంక్షేమం కోసం నిరంతరం కేసిఆర్ పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి కవిత, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్య, ఐటిడిఏ పీవో అక్షిత్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాంనాయక్, ఆర్డీవో శ్రీనివాసులు, జడ్పీఫ్లోర్లీడర్ పెద్ది స్వప్న, ఎంపిడివో శ్రీనివాస్, తహసీల్దార్ రాంమూర్తి, నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు పాల్గొన్నారు.

# జన సమీకరణతో ఓరుగల్లును పోరుగల్లుగా మారుద్దాం

### కాంగ్రెస్ రాష్ట్రంలో ఎక్కడుంది?

### దుబ్బాక నుండి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల వరకు డిపాజిట్లే దక్కలే

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్కుమార్

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఈ నెల 8న హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యే బహిరంగ సభకు విజయసంకల్ప సభకు జన సమీకరణతో ఓరుగల్లును పోరుగల్లుగా మారుద్దామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్కుమార్ ప్రకటించారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కాలనీలో ఎస్వీ కన్వెన్షన్ హాల్లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్రెడ్డితో పాటు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, గిరికపాటి మోహన్రావు, మాజీ మంత్రులు మర్రి శశిధర్రెడ్డి, జి.విజయరామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్రెడ్డి, బంగారు శ్రుతి హన్మకొండ వరంగల్, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, గంగాడి క్రిష్ణాఆరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో రాహుల్గాంధీతో హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన బహిరంగ సభకు లక్షల మంది జనాన్నీ సమీకరించిందట రాష్ట్రంలో ఉనికే లేని కాంగ్రెస్ పార్టీయే అంత జనాన్ని తీసుకొస్తే, బిఆర్ఎస్కు అసలు సిసలైన బిజెపి నిర్వహించబోయే అందునా ప్రధాని నరేంద్రమోదీ హాజరుకాబోయే బహిరంగ సభకు ఇంకెన్ని లక్షల మంది జనాన్ని సమీకరించాలో ఆలోచించండి. 15లక్షలకు తక్కువ కాకుండా జన సమీకరణ చేసి ఓరుగల్లును పోరుగల్లుగా మార్చిన చరిత్ర సృష్టిద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ కిరాణం దుకాణం లాంటిది. కేసిఆర్ దృష్టిలో ఆ పార్టీ అంటేనే షాపింగ్ మాల్ లాంటిది. ఇప్పుడు ఆ పార్టీలో మరో కాస్టలీ మెటీరియల్ వచ్చి చేరింది. కేసిఆర్ దగ్గర డబ్బులకు కొదవలేదు. ఎంత డబ్బైనా పెట్టికొనేందుకు కేసిఆర్ సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపికి త్యాగాల చరిత్ర ఉంది. కార్యకర్తలెందరో జైలు పాలయ్యారు. సామ జగన్మోహన్రెడ్డి వంటి వారు ప్రాణాలనే త్యాగం చేసిన చరిత్ర ఓరుగల్లుకు ఉంది. ఇంతటి పవిత్రమైన గడ్డకు ప్రపంచమే దిబాస్ అంటూ కీర్తించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాబోతున్న నేపథ్యంలో ఆయనకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికి చరిత్ర సృష్టిద్దామన్నారు. అలాంటి మోదీ తెలంగాణలో బిజెపి కార్యకర్తల పోరాటాలను బేష్ అన్నారు. నన్ను భుజం తట్టి బేష్ అన్న సంగతిని మీరంతా చూశారు. నన్ను అనడమంటే అది నా గొప్పకాదు. మీ అందరి పోరాటాలే కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో సభ పేరుతో నెల రోజుల నుండి అష్టకష్టాలు పడుతూ చేమటోడుస్తోంది. ఆ పార్టీ నిర్వహించేది పాదయాత్ర ముగింపు సభనా? జాయిన్సింగ్స్ సభనో అర్థం కానట్లుగా ఉందన్నారు. ఎవరికి వారే గొడవలతో నిమగ్నమయ్యారన్నారు. ఓరుగల్లులో 8న జరగబోయే సభకు మరో 5 రోజులే సమయమైంది. మోదీని చూసేందుకు ప్రపంచమంతా తహతహలాడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకొని కనివిని ఎరుగని రీతిలో జనాన్ని సమీకరించి చరిత్ర సృష్టిద్దామన్నారు. జన సమీకరణ విషయంలో ఎవరెంత కష్టపడ్డారనే అంశంపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రజలకు సమీకరించలేని వారు నా దృష్టిలో లీడర్ కానేకాదు. సభ సక్సెస్ కోసం కష్టపడిన నాయకులకు పార్టీ భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత ఇవ్వబోతుందన్నారు.



### వీరభద్రున్ని దర్శించుకున్న

# దేవాలయ శాఖ స్థపతి

**భీమదేవరపల్లి జులై 2 ప్రభాతవార్త:**

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానంను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం ఆదివారం దర్శించుకున్నారు. దేవాలయ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో స్థపతి వల్లి నాయగమ్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు అర్చకులు నిరర్వహించారు. అనంతరం శేష వస్త్రంతో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈవో సత్కరించడం జరిగింది. అనంతరం ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు గూర్చి వివరిస్తూ దేవస్థాన యాగశాల అద్దాల మండపం ఉత్తర రాజగోపాల నిర్మణం అభివృద్ధి పనులకు కావలసిన స్థలాన్ని స్వయంగా స్థపతి పరిశీలించి ఆలయ ఈవోకు చైర్మన్కు ఆలయ అభివృద్ధిపై వివరించరారు. ఈ కార్యక్రమంలో ఆలచ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ఉప ప్రధానార్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, సదానందం, వీరభద్రయ్య శ్రీకాంత్ రమేష్ శివకుమార్ శరత్ చంద్ర సిబ్బంది రవీందర్ సందీప్ శ్రీధర్ రాజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలను సందర్శించిన కేంద్రమంత్రి కిషన్రెడ్డి

**ప్రభాతవార్త- హన్మకొండ:**



ఈ నెల 8వ తేదిన వరంగల్ పర్యటనకు రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమ నిర్మాణానికి శంకు స్థాపన, అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైనాంలో నిర్వహించు బహిరంగ సభకు స్థల పరిశీలన కోసం కళాశాలకు వచ్చిన కేంద్ర పర్యటన శాఖ మంత్రి కిషన్రెడ్డి బిజెపి రాష్ట్ర అధనఒఉడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, కేంద్రమంత్రికి సాదరంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్రెడ్డి సందర్శకుల పుస్తకంలో కళాశాలపై తన అభిప్రాయాన్ని రాసి సంతకం పెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య కళాశాల యొక్క చారిత్రక ఉన్నతిని తెలియజేశారు. ముఖ్యంగా కళాశాలకు వంద సంవత్సరాల చరిత్ర ఉంది ఇందులో చదువుకున్న గొప్ప వారిలో భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పీ.వీనరసింహరావు అని, అంతేగాక ఎంతో మంది రాజకీయ నాయకులు, పరిపాలకులు ఈ కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా కిషన్రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ఎంతో చారిత్రక పేరుతో ఉందని 100 సంవత్సరాలు చరిత్ర కళాశాల పేరు తెలియని వారు ఉండరన్నారు. కళాశాలకు వచ్చిన వారిలో బిజెపి హనుమకొండ అధ్యక్షురాలు రావుపద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, ప్రేమేందర్రెడ్డి, ఏనుగుల రాకేష్రెడ్డి తదితరులు కళాశాలకు వచ్చిన వారిలో ఉన్నారు.

# మండల రెడ్డి సంఘాల ఐక్యవేదిక సమావేశం

### హాజరైన మండల రెడ్డి కుల బంధువులు



**హసన్పర్తి జులై 2 ప్రభాతవార్త:**

హసన్పర్తి మండల రెడ్డి సంఘాల ఐక్యవేదిక మండల సమావేశం స్థానిక ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అర్జుల కిషన్ రెడ్డి, చందుపట్ల నరసింహారెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రకటిస్తూ రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఉమ్మడి మండల అధ్యక్షడిగా వీసం సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వీసం రవీందర్ రెడ్డి, బండ సాయి రెడ్డి, యూత్ అధ్యక్షునిగా బండ దేవేందర్ రెడ్డి కోశాధికారిగా చిదరాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా పాడి మల్లారెడ్డి, తోకల ఆది రెడ్డి, ఇనుగాల రామ్ రెడ్డి, చల్లా రాంరెడ్డి, కాందాటి సంజీవరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బైరి మధుకర్ రెడ్డి, కండరకుంట్ల రాజిరెడ్డి, బండ దేవేందర్ రెడ్డి, కంవనకుంట్ల జితేందర్ రెడ్డి, సూదుల ప్రభాకర్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా పెద్ది మలరెడ్డి, కుందూరి సాంబ రెడ్డి బండ రత్నాకర్ రెడ్డి, బండ జీవన్ రెడ్డి, డిల్లా ఉదయ రెడ్డి, చల్ల గోపాల్ రెడ్డి, మండల సోషల్ మీడియా కమిటీ ఇన్చార్జిగా విలుగటి నరేందర్ రెడ్డి, వీసం అనిల్ రెడ్డి ముఖ్య సలహాదారుల వీసం కరుణాకర్ రెడ్డి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల బంధువులకు శుభాకాంక్షలు తెలుపుతూ మండలం రెడ్డి కులం అభివృద్ధికి సంయుక్త పోరాటాలు చేయాలనీ ఎకగ్రీవ తీర్మానం చేసినట్లు ప్రకటించారు.